Reg. No.3435/57 Postal Reg. No. H/HD 901/2006-8

# ధర్మసాధని

సాంస్కృతిక, సాంఘిక, ఆధ్యాత్మిక ఆశయములను ప్రచారము చేయు పత్రిక
ఆంధ్రబ్రహ్మ సమాజ పక్షమున 1914 నుండి ప్రచురింపబడుచున్నది.

# DHARMASADHANI

A JOURNAL IN TELUGU & ENGLISH DEVOTED TO SPIRITUAL, MORAL, SOCIAL AND CULTURAL IDEALS, PUBLISHED BY ANDHRA BRAHMO SAMAJAM SINCE 1914

సంపుటి (22) **September సెప్టెంబర్ 2018** సంచిక (5)



Editor : Ravi Sankar Banda Associate Editor : Ch.Keshav Chand
చిరునామా : హైదరాబాద్ దక్కన్ బ్రహ్మ సమాజ మందిరము, హనుమాన్ టేక్‌డి, అబిడ్స్, హైదరాబాదు - 500 001.
Address : Hyderabad Deccan Brahma Samaj Mandir, Hanuman Takedi, Abids, Hyderabad - 500 001.
Telephone : 07093927442, 07093927443
E-mail :info@dharmasadhani.org website : www.dharmasadhani.org

సంపాదక వర్గము :
దాములూరి మధు బిందు, సిలువేరు సుదర్శన్, దేవగుప్తాపు సార్వభౌమారావు
Printed & Published by M. Ajay Gowtham for the Andhra Brahmo Samaj, Hyderabad
Printed at Saptagiri Printing Works, Vidyanagar, Hyderabad - 500 044.
చందా : రూ. 100/- (3 సం॥లకు) పోషకులు (PATRON) రూ. 500/- విడి పత్రిక :రూ. 10/-

# విషయ సూచిక


| | | | | |
|---|---|---|---|---|
| 1. | సంపాదకీయం | : | బందా రవి శంకర్ | 1 |
| 2. | సృష్టికర్తతో సంభాషణ | : | స్వేచ్ఛానువాదం : డా.జ్యోత్స్న ఇలియాస్ | 3 |
| 3. | చిన్న కథ | : | దేవి | 4 |
| 4. | మూర్తిపూజ | : | స్వామి దయానంద సరస్వతి | 6 |
| 5. | రవీంద్రనాథ్ ఠాగూర్ | : | సిలువేరు సుదర్శన్ | 9 |
| 6. | బ్రాహ్మధర్మము | : | మహర్షి దేవేంద్రనాథ్ ఠాగూర్ | 11 |
| 7. | జాతీయ సమైక్యత (స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలో గెలుపొందిన వ్యాసం) | : | శ్రావ్య (విద్యార్థిని) | 13 |
| 8. | అతి బాల్యవివాహము | : | శ్రీ కందుకూరి వీరేశలింగం | 14 |
| 9. | God... Give Me Courage To Change... | : | Dr. Sushama joag and Dr.Dilip joag | 16 |
| 10. | Simple Living | : | Rajesh | 19 |
| 11. | M. V. Bhagya Reddy Varma | : | Rajani | 19 |
| 12. | సందేశములు, సమాజ వార్తలు, విరాళములు | : | | 22, 23 |
| 13 . | బ్రహ్మ సమాజ క్యాలెండర్ (సెప్టెంబర్, అక్టోబర్) | : | చల్లా కేశవచంద్ | 24 |


బ్రహ్మ సమాజమును శ్రీ రాజా రామ్మోహన్ రాయ్ 1828లో స్థాపించారు. అత్యంత ప్రాచీనములు, సనాతనములైన వేద గ్రంథాలలో వివరించబడిన ఏకేశ్వరోపాసన, సర్వమత సౌభ్రాతృత్వం, హేతుపూర్వక మత దృక్పధం, వసుధైకకుటుంబం వంటి సిద్ధాంతాలను అనుసరించు వారి సమూహమే బ్రహ్మసమాజం. మహర్షి దేవేంద్రనాథ్ ఠాగూర్, బ్రహ్మానంద కేశవచంద్ర సేన్, పండిట్ శివనాథ శాస్త్రి, కందుకూరి వీరేశలింగం పంతులు, బ్రహ్మర్షి రఘుపతి వెంకట రత్నం నాయుడు మొదలైన వారు దీనిని ఎంతో వ్యాప్తి చేసారు.



DHARMASADHANI

# ధర్మసాధని

సాంస్కృతిక, సాంఘిక, ఆధ్యాత్మిక ఆశయములను ప్రచారము చేయు పత్రిక
ఆంధ్రబ్రహ్మసమాజ పక్షమున 1914 నుంచి ప్రచురింపబడుచున్నది.

సంపుటి (22) September సెప్టెంబర్ - 2018 సంచిక (5)

సంపాదకీయం

## గణానాం త్వా గణపతిమ్ హవామహే

- బందా రవి శంకర్

గత సంచిక యందు పరమేశ్వరుని యొక్క "అగ్ని:" అను నామము మరియు దానికి సంబంధించిన అపోహల గురించి వివరముగా తెలుసుకున్నాము. ఈ సంచిక యందు "గణపతి:" అను పరమేశ్వరుని దివ్య నామము గురించి, ఆ నామము పట్ల గల అపోహల గురించి తెలుసుకుందాము.

వేదములో పరమేశ్వరుని "గణపతి:" అను నామముతో పలుమార్లు కీర్తించారు. గణము అనగా సమూహమని, పతి అనగా నాయకుడు, రక్షకుడు, పోషకుడు, యజమాని అని అర్థములు కలవు. గణపతి: అనగా ఈ విశ్వమందున్న అన్ని రకముల గణములకు (సమూహములకు) పరమేశ్వరుడే అధిపతియని అర్థము. భూమి మీద కొన్ని లక్షల రకాల మొక్కలు, కీటకములు, ఎన్నో వేల రకముల చేపలు, పక్షులు, జంతువులు, సరీసృపములు కోట్ల సంఖ్యలలో గలవని శాస్త్రజ్ఞుల అంచనా. ఇలా ఈ విశ్వమందున్న నక్షత్రముల సమూహము, గ్రహముల సమూహము, మొక్కల సమూహము, జంతువుల సమూహము, పక్షుల సమూహము, కీటకముల సమూహము, చేపల సమూహము, మానవుల సమూహము ఇత్యాది అన్ని రకములైన సమూహములకు పరమేశ్వరుడే అధిపతి, పోషకుడు, రక్షకుడు కావున ఆయనయే "గణపతి:" అని అర్థము చేసుకొనవలెను. ఈ క్రింద తెలుపబడిన ఋగ్వేద, యజుర్వేద మంత్రములు ఈ విషయములనే ధృవీకరించుచున్నవి.

**గణానాం త్వా గణపతిం హవామహే కవిం**
**కవీనాముపమశ్రవస్తమమ్। జ్యేష్ఠరాజం బ్రహ్మణాం**
**బ్రహ్మణస్పత ఆ న: శృణ్వన్నూతిభి: సీదసాదనమ్ ॥**
**(ఋగ్-02-23-01)**

తాత్పర్యము: ఈ విశ్వమున గల సమస్త గణములకు (మనుష్యుల గణములు, పశువుల గణములు, ఇలాగ ఎన్నో గణములు) పరమేశ్వరుడే అధిపతి. ఆయనయే సమస్తమును సృష్టించెను. ఆయనే విశ్వమంతటిని ప్రకాశింపచేయువాడు, రక్షించువాడు. సమస్త బ్రహ్మాండమునకు ఆయనయే అధిపతి. ఆయన సర్వజ్ఞుడు. జ్ఞానము కొరకై ఆయనను మాత్రమే అర్థించవలెను. ఆయన ప్రసాదించిన గొప్పనైన వేదోక్త స్తుతులను అత్యంత శ్రద్ధతో తెలుసుకొనవలెను, వానిని చక్కగా అర్థము చేసుకొని ఆచరించవలెను. ఈ విధముగా ఎల్లరూ ఆయననే రక్షణకొరకు వేడుకొనుచు సుఖముగా ఉండవలెను.

**నమో గణేభ్యో గణపతిభ్యశ్చ వో నమో నమో వ్రాతేభ్యో**
**వ్రాతపతిభ్యశ్చ వో నమో నమో గృత్సేభ్యో గృత్సపతిభ్యశ్చ**
**వో నమో నమో విరూపేభ్యో విశ్వరూపేభ్యశ్చ**
**వో నమ: ॥ (యజు: - 16 - 25)**

తాత్పర్యము: సమస్త గణములను తయారుచేసిన వానికి, గణములను కాపాడువానికి, అత్యంత దానశీలికి, దానములను చేయువారిని రక్షించువానికి, సమస్తమును గ్రహించువానికి, మంచి గ్రహణశక్తి గలవారిని కాపాడువానికి, వివిధములైన రూపములను కలిగించినవానికి, విశ్వమున గల సమస్త రూపములను చేసినవానికి మాత్రమే ఆత్మ నివేదనము గావించుకొనవలెను.

ఇంత చక్కగా వేదముల యందు "గణపతి:" అను నామము అద్వితీయుడు, అజన్ముడు, నిరాకరుడైన పరమేశ్వరుని మాత్రమే సూచించునని తెలుపబడినప్పటికి, ఇందుకు పూర్తి విరుద్ధముగా గణేశ పురాణము, గణేశ

ఉపనిషత్, ముద్గాల పురాణము, శివ పురాణము ఇత్యాది వేదబాహ్యమైన పురాణ గ్రంథముల యందు గణపతి నామము చుట్టూ అనేక రూపములు, అపోహలు, కట్టు కథలు కల్పించబడినవి. 5వ శతాబ్దములో శైవంలో భాగంగా గణపతిని పూజించేవారు. 6వ శతాబ్దం తర్వాత ఈ పురాణ గ్రంథముల ఆధారముగా గాణపత్యం అనునది ఒక ప్రత్యేక మతముగా (శాఖగా) ఏర్పడినది. పరమేశ్వరుని గురించి వేదమునందున్న వివరణలకు విరుద్ధముగా ఉన్న కొన్ని అపోహలను, కథలను ఇప్పుడు పరిశీలిద్దాము.

వేదముల యందు గణపతి: అను నామము సర్వ జగద్రక్షకుడు, సర్వజీవ పోషకుడైన పరమేశ్వరుడిని మాత్రమే సూచించునని, ఆయన జీవుల వలె ఎటువంటి ఆకారము, రూపము, శరీరము, నాడీ తంతువులు, కండరములు, రంగు లేనివాడని చాలా స్పష్టముగా తెలుపబడినది. కాని కాలక్రమములో ఇందుకు భిన్నముగా పురాణ, ఇతిహాసముల యందు "గణపతి:" పేరుతో వివిధ రకముల రూపములు, ఆకారములు కల్పించబడినవి. కొంతమంది చరిత్రకారుల అధ్యయనం ప్రకారం 4వ శతాబ్దంలో చిత్రీకరించిన పుస్తకాలలో గణపతి రూపం కేవలం రెండు చేతులనే కలిగి ఉందట. కానీ 9వ శతాబ్దం వచ్చేటప్పటికి ఈ రూపానికి 14 చేతులను, 10వ శతాబ్దం వచ్చేటప్పటికి 20 చేతులను కల్పించారట. గణపతిని ప్రధాన పాత్రగా చేసుకుని రచించిన ముద్గాల పురాణంలో గణపతికి 32 రూపాలు ఉన్నాయని చెప్పారు. ఉదాహరణకు బాల గణపతి, శక్తి గణపతి ఇత్యాదులు. ఇందులో 13వది మహా గణపతి. ఇది భారతదేశం అంతటా పూజలందుకునే రూపం.

వేదముల యందు పరమేశ్వరుడు స్వయంజాతుడని, అవతారములకు, జనన మరణములకు అతీతుడని (అజన్ముడని), చాలా స్పష్టముగా తెలుపబడినది. కాని ఇందుకు విరుద్ధముగా గణేశ పురాణము యందు గణపతికి నాలుగు అవతారాలు ఉన్నాయి. అవి: మహోత్కట అవతారం, మయూరేశ్వర అవతారం, ధూమ్రకేతు అవతారం, గజానన అవతారం. మహోత్కట అవతారానికి సింహం, మయూరేశ్వర అవతారానికి నెమలి, ధూమ్రకేతు అవతారానికి గుర్రం, గజానన అవతారానికి ఎలుక వాహనాలుగా ఉన్నట్లు గణేశ పురాణ కథనం. చారిత్రకంగా చూసుకుంటే తొలినాటి వినాయక శిల్పాలలో ఎక్కడా ఎలుక వాహనం కనిపించదు. ఏడో శతాబ్ది తర్వాతి నాటి శిల్పాలలో మాత్రమే వినాయకునితో పాటు ఎలుక వాహనం కనిపిస్తుంది. పురాణాల్లో చూసుకుంటే మత్స్య పురాణంలో వినాయకుని మూషిక వాహన ప్రస్తావన తొలిసారిగా కనిపిస్తుంది.

పైన తెలిపినవే కాకుండా వేదముల యందు పరమేశ్వరుడు మానవులు కలిగియున్నట్లుగా తల్లిదండ్రులను, అన్నదమ్ములను, భార్యాపిల్లలను, ఇతర సంబంధములను కలిగియుండడని ఆయన మాతా, పితా, కళత్రాది సంబంధములకు అతీతుడని, స్వయంజాతుడని చాలా స్పష్టముగా తెలుపబడినది. కాని పురాణ, ఇతిహాసముల యందు గణపతి శివుని కుటుంబానికి చెందిన వానిగా చెప్పారు. శివపురాణం ప్రకారం, పార్వతిదేవి ఒకసారి స్నానానికి వెళ్ళే ముందు నలుగు పిండితో ఒక బాలుని బొమ్మను చేసి, దానికి ప్రాణం పోసి, ఆ బాలుని కాపలాగా ఉంచి స్నానానికి వెళ్ళిందట. యథావిధిగా శివుడు పార్వతి దగ్గరికి వచ్చాడట. కానీ ఆ బాలుడు శివుడిని లోపలికి పోనివ్వకుండా అడ్డుకున్నాడట. అప్పుడు శివుడు పట్టరాని కోపంతో ఆ బాబు తల నరికాడట. ఇంతలో పార్వతి వచ్చి తన బిడ్డ మరణించిన విషయం గమనించి క్రోధంతో, ఉక్రోషంతో లోకాలన్నీ భస్మం చేస్తానని చెప్పిందట. దానితో ఖంగారు పడ్డ బ్రహ్మ పార్వతిని బ్రతిమాలగా, ఆమె రెండు షరతుల మీద తన సంకల్పాన్ని విరమిస్తానని చెప్పిందట. అందులో ఒకటి ఆ బాలునికి తిరిగి ప్రాణాన్ని ప్రసాదించాలి, రెండు ఆ బాబును అందరు దేవతల కంటే ప్రథమంగా పూజలందుకునేలా చేయాలి. ఈ షరతులకి శివునితో సహా దేవతలందరు ఒప్పుకుంటారట. అప్పుడు శివుడు, బ్రహ్మ నందిని భూలోకానికి వెళ్ళి ముందు కనిపించిన విగతజీవి తలను తీసుకురమ్మని చెప్పారట. దానితో నంది వెళ్ళి ఒక చనిపోయిన ఏనుగు తలను తీసుకొచ్చిందట. అప్పుడు ఆ తలను ఆ బాబు తలకు అంటించి, అతనికి ప్రాణం పోసి, అతనిని అన్ని గణములకు అధిపతిని చేసి "గణపతి" అని పేరు పెట్టారట.

వేదముల యందు ఎంతో స్పష్టముగా మానవుని జీవన లక్ష్యము మోక్షసాధనయని (స్వర్గమును పొందుటయని) తెలుపబడినది. సర్వ సుఖప్రదాతయైన పరమేశ్వరుడే మోక్షప్రదాతయని, కావున ఎల్లరూ మోక్షప్రాప్తికై పరమేశ్వరుడినే వేడుకొనవలెనని తెలుపబడినది. కాని ఇందుకు విరుద్ధముగా పురాణములయందు మానవులు స్వర్గమును పొందకుండా పరమేశ్వరుడు అడ్డుపడతాడని తెలిపే తప్పుడు కథలను కల్పించారు. ఉదాహరణకు ఈ క్రింది కథను గమనించండి. ఒకప్పుడు మానవులందరు ఘోరమైన తపస్సులు చేసి ఆ తపస్సులకు ఫలితంగా

స్వర్గములకు వెళ్ళే వరములను పొందారట. అలా స్వర్గానికి వెళ్ళే మనుషులు చాలా ఎక్కువై పోయారట. స్వర్గంలో తమ సంఖ్యాబలం పెరగటంతో మనుషులు స్వర్గంలోని దేవతలను యాతనలకు గురి చేయసాగారట. దానితో తట్టుకోలేని దేవతలు తమను కాపాడమని శివపార్వతులకు మొరపెట్టుకున్నారట. అప్పుడు పార్వతి దేవి మట్టితో ఏనుగు ముఖం, పెద్దబొజ్జ, భారీ శరీరం, నాలుగు చేతులు కలిగిన రూపాన్ని చేసి దానికి ప్రాణం పోసిందట. ఆ రూపమే "గణపతి" అని చెప్తారు. అలా రూపం దాల్చిన గణపతితో పార్వతీ దేవి, 'నాయనా! నువ్వు వెంటనే భూలోకానికి వెళ్ళి అక్కడ స్వర్గానికి వెళ్లాలనుకుంటున్న మానవులకు విఘ్నాలు కలిగించమని తెలిపిందట. అప్పుడు గణపతి స్వర్గప్రాప్తిని ఆశించే మానవులకు ప్రతి పనిలోనూ విఘ్నాలు కలిగించడం ప్రారంభించాడట. గణపతి కల్పించిన విఘ్నాలను అధిగమించడం మానవులకు దుస్సాధ్యంగా మారిందట. వినాయకుడి ప్రభావంతో స్వర్గలోకానికి వెళ్లే మానవుల సంఖ్య తగ్గు ముఖం పట్టిందట. స్వర్గంలో తిరిగి ప్రశాంతత ఏర్పడిందట. ఇంకా ఇలా ఎన్నో కథలు కల్పించబడినవి.

కావున ఎల్లరూ పైన తెలిపిన విషయములను నిష్పక్షపాత బుద్ధితో గ్రహించి, ఈ కట్టు కథల ఊబిలో పడకుండా సదా జాగరూకులై పరమేశ్వరుని యొక్క దివ్యనామమైన "గణపతి:" యొక్క సరియైన అర్థము తెలుసుకొని, వేదబాహ్యములైన అన్ని రకముల ఆరాధనా పద్ధతులను వీడి సర్వజగద్రక్షకుడైన పరమేశ్వరుడినే శరణువేడుకొనవలెను.

✦

---

# సృష్టికర్తతో సంభాషణ

– స్వేచ్ఛానువాదం : డా.జ్యోత్స్న ఇలియాస్

ప్రశ్న:– ఆలోచన, ఆచరణ, అనుభవం – ఈ మూడూ సమానమేననీ, అవి ఒకదానివెంట మరొకటి వృత్తాకారంలో పరిభ్రమిస్తూనే ఉంటాయనీ చెప్పావు...

జవాబు:– ఔను... మన సంభాషణ, గత సమావేశంలో ఇలాగే కొనసాగింది. నువ్వు నిజంగా దేవుడివేనా, సృష్టికర్తవేనా అని నువ్వు నన్ను నిలదీశావు... గుర్తుందా?

ప్రశ్న:– ఉంది... అంతా అయోమయంగా ఉందన్నాను... నా సందేహం ఇంకా తీరలేదు.

జవాబు:– తీరుతుంది... ఒక్క విషయం అర్థం చేసుకో!... అసాధ్యమైన దానిని నువ్వు సాధ్యం చేయాలని ప్రయత్నిస్తున్నావు... వర్ణించలేని దానిని వర్ణించాలని ప్రయత్నిస్తున్నావు... అందుకే అయోమయంగా ఉందంటున్నావు. 'మతం' చేస్తున్న పని కూడా అదే... వివరంగా చెప్తాను.

శాశ్వతత్వం – అంటే నీ ఊహకి, నీ గణింపుకి అతీతమైన విషయం... నీకు తెలిసిన కాలమానాన్ని మించినది. "అనంతం" – అంతంలేనిది. సృష్టికర్త లేదా దేవుడు అంటే నన్ను నువ్వు నీ ఊహలకు, కల్పనకు, భావనకు పరిమితం చెయ్యలేవు. నీలో ఊహలు, భావాలు, అనుభూతులు, అనుభవాలను కలుగ జేసేది సృష్టికర్త లేదా దేవుడు. ఈ సృష్టికర్త దేవుడు, దేవుడే ఈ సృష్టి మొత్తాన్ని సృష్టించాడు. సృష్టికి ఆది, తుది అంతా దేవుడే.

ఎప్పుడైనా ఒకసారి సూక్ష్మ దర్శినిలో చూడు. అణువులు, పరమాణువులు శరవేగంగా కదలడం సూక్ష్మదర్శినిలో చూడు. ఆ కదలికలు చూస్తే నీకు కొంతవరకు అర్థం అవుతుంది. ఈ సృష్టి యావత్తూ ఇందులోనే ఉందేమిటని ఆశ్చర్యం కలుగుతుంది. ఔనా ?

ప్రశ్న:– నిజమే... నేనే కాదు. ఇలా మరెందరో అనుకున్నారు, అనుకుంటున్నారు.

జవాబు:– నాకు తెలుసు... సూక్ష్మ దర్శినిలో నువ్వు క్షణకాలం చూసావే – అది, ఆ ప్రక్రియ అవధి లేకుండా అనంతంగా కొనసాగుతుంటుంది... నమ్మశక్యంగా లేదుకదూ?

ప్రశ్న:– మరి కాస్త వివరంగా చెప్పు....

జవాబు:– ప్రపంచంలో అతి చిన్న వస్తువు... పోనీ ఆవగింజ అనుకో... దాన్ని రెండుగా విభజించు.

ప్రశ్న:– రెండు సగభాగాలు... రెండు అర్ధభాగాలు!

జవాబు:– వాటిని మళ్ళీ విభజించు.

ప్రశ్న:– ఇంకా చిన్న చిన్న ముక్కలు...

జవాబు:– అలా విభజిస్తూ పోతే?

ప్రశ్న:– ఇంకా చిన్న చిన్న.... అతి సూక్ష్మమైన భాగాలు...

జవాబు:– అలా విభజిస్తూవుంటే – ఆ విభజన ప్రక్రియ ఎంత వరకూ కొనసాగుతుంది?

ప్రశ్న:– ఏమో! అది అసలు ఆగదేమో! అలా విభజన చేస్తూ పోతే జరుగుతునే ఉంటుంది.

జవాబు:– అంటే, నువ్వు ఆ ప్రక్రియను పూర్తిగా నశింపచేయలేను అంటున్నావు... అది నాశనం లేనిది అని భావిస్తున్నావు.

ప్రశ్న:– అలాగే అనుకో... అంతేనేమో.

జవాబు:– 'జీవన మర్మం' అంటే ఏమిటో నీకు తెలిసింది... అనంతత్వం అంటే ఏమిటో నీకు అర్థమైంది. సరే, ఇప్పుడు

నేనో ప్రశ్న అడగనా?

ప్రశ్న:- అడుగు....

జవాబు:- ఇది కేవలం ఒకే దిశగా కొనసాగే ప్రక్రియ అని ఎందుకు అపోహ పడుతుంటావు? పైకి, పైపైకి ఇంకా పైకి వ్యాపించినట్లు, క్రిందికి, ఇంకా క్రిందికి, ఇటువైపుకి, అటువైపుకి – అన్ని వైపులా ఉంటుందని అర్థం చేసుకో... దీనికి దశలు, దిశలు లేవు... సూక్ష్మాతి సూక్ష్మంలో, అత్యంత భారీతనంలో అంతటా ఉన్నది ఈ అనంతతత్వమే! సూక్ష్మము – స్థూలము, చిన్న – పెద్ద వంటి భేదాలు లేనపుడు, అత్యంత పెద్దది, అమిత శక్తి వంతమైనటువంటి, గొప్పనైనటువంటి దేవుడు – అంటే నేను కూడా లేనని భావిస్తున్నావా!

ప్రశ్న:- కాదు... ఉన్నదంతా దేవుడే, ఆ సృష్టికర్త అనికూడా అనుకుంటున్నాను.

జవాబు:- ఔను.... నేను – నేనే... 'నేను' అని నువ్వు భావిస్తున్నదంతా – నేనే... నీ గురించి ఇంకోసారి వివరంగా మళ్ళీ చెబుతాను! అంతవరకూ, వీటి గురించి ఆలోచించు.

**– నీల్ డోనాల్డ్ వాల్ష్ – ఆంగ్ల రచన**

**– "కన్వర్ సేషన్స్ విత్ గాడ్"**

**– సశేషము**

## చిన్న కథ

**– దేవి**

ఒక అందమైన సాయంకాలం, ఆ పాఠశాల ఆవరణ అంతా రంగురంగుల కాగితాల తోరణాలతో, బెలూన్లతో, చిన్నపిల్లల నవ్వులతో కళకళలాడుతోంది. అక్కడ రాసి ఉన్న బ్యానర్లను బట్టి ఆ రోజు పాఠశాల యొక్క వార్షికోత్సవం జరుగుతోందని అర్థమవుతోంది. చిన్నపిల్లల సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రధాన వక్తల ఉపన్యాసాలు ముగిసిన తరువాత ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మైక్ తీసుకుని సభికులతో "మై డియర్ ఫ్రెండ్స్, ఇప్పటి దాకా చాలా బాగా కార్యక్రమాలన్నింటిని చూసి ఆనందించారు. ఇప్పుడు ఒక ప్రత్యేక వక్త మనతో తన అనుభవాలను పంచుకుంటారు. ఆ అనుభవాలు మనందరికి ఎంతో స్ఫూర్తినిస్తాయి. అందుకే ఆయనను ప్రత్యేక వక్తగా ఆహ్వానించటం జరిగింది. ఆయన మరెవరో కాదు మా పూర్వ విద్యార్థి మాస్టర్ వాసు యొక్క తండ్రి శ్రీరాఘవ" అని ప్రకటించాడు.

సభికులంతా రాఘవ ప్రసంగం కోసం ఆసక్తిగా ఎదురు చూడసాగారు. ఆయన చెప్పిన మాటలు ఎప్పటికి మరువలేనివి. మొదటగా ఆ పాఠశాల గురించి చెప్పు అందులో మానసిక వికలాంగుల కోసం ప్రత్యేకించిన సదుపాయాలను, ఉపాధ్యాయుల ఔన్నత్యాన్ని ప్రశంసించిన తరువాత సభికులను ఉద్దేశించి రాఘవ ఇలా ప్రశ్నించారు. "సృష్టిలో మానవ ప్రమేయం లేకుండా భగవంతుడు తయారు చేసిన ప్రతిది ఎంతో పరిపూర్ణంగా ఉంటుంది. కానీ మా అబ్బాయి వాసు, తనకు ఉన్న మానసిక వైకల్యం వలన ఇతర పిల్లలలాగా విషయాలను నేర్చుకోలేడు, అర్థం చేసుకోలేడు. సహజ సిద్ధంగా ప్రకృతిలో ఉండే క్రమబద్ధత, పరిపూర్ణత మా వాడి విషయంలో లేదు. ఎందుకు?" ఈ ప్రశ్న విని సభికులందరు నిర్ఘాంతపోయారు.

రాఘవ తిరిగి ఇలా చెప్పనారంభించాడు, "నా అభిప్రాయం ప్రకారం ఇది ఎవరి దోషమో లేక పాపమో కాదు వాసులాంటి మానసిక, శారీరక (అస్వస్థత) లోపాలు గల పిల్లలు తోటివారిలోని మంచితనానికి, మానవత్వానికి ప్రశ్నలు... ఇటువంటి బిడ్డలతో తోటివారు ప్రవర్తించే తీరులో వారిలోని మానవత్వము, మంచితనం కనబడుతుంది. అంటూ ఇలా చెప్పనారంభించాడు...

ఒక సంవత్సరం వేసవి సెలవులలో ఒకరోజు నేను మా అబ్బాయి వాసు పార్కు మీదుగా నడిచి వెళుతున్నాము. పార్కు పక్కనే ఉన్న ఆటస్థలంలో పిల్లలు క్రికెట్ ఆడుతున్నారు. వాళ్ళని చూసి వాసు తను పట్టుకుని నడుస్తున్న నా చెయ్యి లాగుతూ ఇలా అడిగాడు "నాన్నా, నన్ను వాళ్ళతో ఆడనిస్తారా?" వాళ్ళు. వాసులాంటి మానసిక, శారీరక, లోపాలుగల పిల్లలను తమ జట్టులో చేర్చుకోవటానికి ఎవ్వరూ ఇష్టపడరని నాకు తెలుసు. కానీ ఒక తండ్రిగా వాసు తరపున ఆలోచిస్తే అతని వైకల్యాన్ని పక్కన పెట్టి వాళ్ళు కనక తమ జట్టులో చేర్చుకుని ఆడనిస్తే... అది వానుకి ఎంతో ఆత్మవిశ్వాసాన్ని, ఆనందాన్ని ఇస్తుందనిపించింది.

పెద్దగా ఆశలేక పోయినా ఆడుతున్న పిల్లలలో ఒకడి దగ్గరకు వెళ్ళి "వాసు కూడా మీతో ఆడవచ్చా" అని చాలా మెల్లగా అభ్యర్థిస్తు అడిగాను. ఆ పిల్లవాడు ఒకసారి మమ్మల్ని కలయజూసి.. "ఈ ఇన్నింగ్స్ అయిపోవచ్చింది. తరువాతి ఇన్నింగ్స్‌లో వాసుని ఆడనిస్తాము" అని చెప్పాడు.

మేము ఊహించని ఆ సమాధానాన్ని విని సంభ్రమాశ్చర్యాలతో చూస్తుండగానే వారు ఆడుతున్న ఆ ఇన్నింగ్స్ అయిపోయింది. వెంటనే వారు వాసుని రమ్మనిసైగ చేస్తూ, వారి జట్టు పేరున్న చొక్కా పట్టుకొని వాసు వైపు

వస్తుంటే వాసు కళ్ళల్లో ఆనందం... నేను ఎప్పటికి మరువలేను. ఒక అబ్బాయి వాసుకి చొక్కా తొడిగించి భుజం మీద చెయ్యి వేసి తీసుకెళ్ళి జట్టులో మిగతా వారితో పాటు బెంచి మీద కూర్చోబెట్టాడు. పెద్ద చిరునవ్వుతో, పట్టలేని సంతోషంతో వాసు ఆ బెంచి మీద కూర్చున్నాడు. అలా వాసుని చూస్తుంటే భావోద్వేగంతో నా కళ్ళు చమర్చాయి. మనస్సులో తెలియని ఆనందం, ఆశ్చర్యం కూడా! మానసిక శారీరక వైకల్యాలు కల వాసుని జట్టులోకి తీసుకుని ఆడిస్తున్నందుకు. ఆడుతున్న పిల్లలందరు వాసుని జట్టులోకి తీసుకోవటం వల్ల కలిగిన ఆనందాన్ని నాలో, వాసులో గమనించారు.

ఆట మొదలైంది. వాసుకి ముందుగా బ్యాటింగ్ రాలేదు, కోబాట్స్మన్‌గా నిలబడ్డాడు. అతను ఒక బంతిని కూడా ఎదుర్కోక పోయినా కేవలం అలా నిలబడినందుకే వాసు మొహం సంతోషంతో వెలిగిపోతోంది. ప్రేక్షకులలో కూర్చున్న నేను కూడా సంతోషంతో వాడినే గమనిస్తున్నాను. వాసు జట్టు గెలుపుకు ఇంకా 3 పరుగులు వెనుకపడి ఉంది. ఈ పరిస్థితిలో వాసుని ఆడనిస్తారా అని చిన్న సందేహం!. కానీ నా ఆలోచనల్ని తప్పని చెప్తూ ఆశ్చర్యంగా ఆ పిల్లలు వాళ్ళ గెలుపుని సైతం పక్కన పెట్టి వాసుకి బ్యాట్ ఇచ్చారు. ఆడుతున్న అందరికి తెలుసు వాసు ఆడితే వాళ్ళు గెలవరని ఎందుకంటే బ్యాట్‌ని సరిగా పట్టుకోవటం కాని, దానితో బాల్‌ని కొట్టటం కానీ వాసుకి కష్టసాధ్యమైన పనులు. అయినా వాసుకి అవకాశం ఇచ్చారు.వాసు క్రీజ్‌లో సిద్ధంగా నిలబడ్డాడు.

బౌలర్ బంతి వేశాడు. వాసు దాన్ని సరిగా ఆడలేకపోయాడు. అది గమనించిన బౌలర్ వాసు ఆడేందుకు అనుగుణంగా మరో బంతిని వేశాడు. వాసు బంతిని నెమ్మదిగా కొట్టాడు. అది వెనుక ఉన్న ఫీల్డర్ దగ్గరకు వెళ్ళింది. అతను వెంటనే బంతిని వికెట్స్‌కి వేస్తే వాసు ఔట్ అవుతాడు, ఆట అయిపోతుంది.., కానీ అతను అలా చేయకుండా జట్టులోని ఎవరికి అందకుండా బంతిని విసిరేశాడు. వాళ్ళకు చిన్న వయసులో ఎంత పెద్దమనసు ఇచ్చాడు భగవంతుడు. సరిగా నిలబడలేని వాసుని తమతో ఆడనివ్వడమే కాకుండా వాసు కోసం తమ జట్టు గెలుపుని పణంగా పెట్టాడు.

అదిచూసి, నాతో పాటు కూర్చుని ఆటచూస్తున్న అందరూ వాసుని పరిగెత్తమని, పరుగులు చేయమని ప్రోత్సహిస్తూ అరవటం మొదలు పెట్టారు. వాసు తన జీవితంలో ఎప్పుడూ అంత దూరం పరిగెత్తలేదు. అలాంటిది ఒక పరుగు పూర్తిచేశాడు. "వేగంగా పరిగెత్తాను, పరుగు చేశానని" ఇంతలేసి కళ్ళతో చూశాడు. మళ్ళీ అందరూ రెండవ పరుగు చేయమని ప్రోత్సహించారు. కాస్త కష్టంగా ఊపిరి బిగబట్టి రెండవ పరుగు తీశాడు.

ఇప్పుడు బంతి ప్రత్యర్థి జట్టులో అందరికంటే చిన్నవాడి దగ్గర ఉంది. వాడు వాసుని ఔట్ చేసి హీరో అయ్యే అవకాశం. అయినా వాడు అలా చెయ్యకుండా అందరి ఉద్దేశ్యం గమనించి బంతిని అవతలకు విసిరాడు. అందరూ మళ్ళీ వాసుని మూడవ పరుగు తీయమని అరవటం మొదలు పెట్టారు. తనతోటి ఆటగాడి సాయంతో వాసు మూడవ పరుగు పూర్తి చేశాడు. వాసు జట్టు ఆట గెలిచింది. వాసు ఒక హీరోలా గర్వంగా నావంక చూడసాగాడు. ఆటగాళ్ళు, ప్రేక్షకులు అందరు వాసుని ఎంతగానో అభినందించారు. "అప్పుడు అనిపించింది నాకు ఆ పిల్లలందరూ నిజమైన మానవత్వాన్ని, ప్రేమని ఈ ప్రపంచానికి తిరిగి పరిచయం చేశారని".

వాసు ఆ తరువాతి సంవత్సరం వేసవి సెలవులలో ఆడలేక పోయాడు. ఆ తరువాత కొన్ని నెలల్లోనే అతను చనిపోయాడు. మెల్లగా కథ ముగిస్తు, జీరపోయిన గొంతుతో, కన్నీటితో నిండిన కళ్ళతో చెప్పాడు రాఘవ. "కానీ ఆ రోజుని నేను మర్చిపోలేను. జట్టుని గెలిపించిన ఆనందంలో ఇంటికి వెళ్ళి, తన కోసం ఎదురు చూస్తున్న వాళ్ళ అమ్మకి గర్వంగా తన గెలుపు గురించి చెప్తున్న వాసు ముఖం నాకు అలాగే గుర్తుండి పోయింది". ఇదంతా వింటున్న సభికులు కూడా ఉద్వేగానికి గురయ్యారు. వారందరికి ఆ క్షణం తాము కూడా ఆ సమయంలో ఆ క్రికెట్ గ్రౌండ్‌లో ఉండుంటే ఎంత బావుండేది అనిపించింది.

ఒక క్షణం ఆగి తిరిగి ఇలా చెప్పసాగాడు రాఘవ, "చిన్న ఓటమిని కూడా తట్టుకోలేని, చిన్న గెలుపుకు కూడా పొంగిపోయే పసిపిల్లలు వారి గెలుపు, ఓటమి గురించి ఏ మాత్రం ఆలోచించకుండా నిస్వార్థంగా మా వాసుని గెలిపించి... అందులోని ఆనందాన్ని ఆస్వాదించారు. ఆ పిల్లలందరూ నిజమైన మానవత్వాన్ని, ప్రేమని ఈ ప్రపంచానికి తిరిగి పరిచయం చేశారు. మా వాసు లాంటి పిల్లలు ఈ ప్రపంచంలో చాలా మంది ఉన్నారు. భగవంతుడు ఈ సృష్టి మొత్తం చాలా సమగ్రంగా లోపము లేకుండా నిర్మించి, నడిపిస్తున్నాడు. ఇంతటి శక్తిగల భగవంతుడు నా పిల్లవాడిలో ఎందుకు ఇటువంటి లోపాలను పెట్టాడు?... ఈ ప్రశ్నలు నా మనస్సులో ఎప్పుడు కలిగినా అది దేవుడు మా పట్ల చేసిన అన్యాయమనో, ఘోరమనో ఏ మాత్రమూ అనిపించలేదు. నేనో, నా పిల్లవాడో పాపాత్ములమనిగానీ, దేవుడు మమ్మల్ని చిన్న చూపు చూసాడని గానీ నేనెన్నడు

భావించలేదు. వాడిలోని ఈ లోపాలు వాడి తల్లితండ్రులుగా మాకు, వాడితో కలిసి బ్రతికే వారికి, చుట్టు ఉన్న ఈ సమాజానికి సవాలు అని మాత్రమే భావిస్తాను. ఇటువంటి వారు మిగిలిన వారిలో ఉన్న మంచితనానికి, మానవత్వానికి ప్రశ్నలు... మనం మన కోసం ఏదైనా చేస్తే వచ్చే ఆనందం కన్నా మనకు నచ్చిన వారికోసం చేస్తే వచ్చే ఆనందం ఎక్కువగా ఉండడాన్ని అనుభవైకంగా మనం చాలా సార్లు తెలుసుకొని ఉంటాం. అయితే నేను, నా వాళ్ళు, నా పిల్లలు... వాళ్ళ సరదాలు, సంతోషాలు... అందుకోసం చేసేపనులు.. ఇలా మన జీవితాన్ని ఒక చిన్న చట్రంలో బంధించుకుంటాము, పరిధిని గీసుకొని ఉంటాము. కానీ నిజానికి విశ్వము మొత్తం మనదే, ప్రపంచమంతా మన ఇల్లే. మన మనస్సుని విశాల పరచుకోవాలంతే. అప్పుడు మనలో ఐకమత్యాన్ని, మంచి తనాన్ని పరిక్షించేందుకు భగవంతుడు పెట్టే పరిక్షలు సులువుగా గెలవగలం. నిజమైన మనుషుల్లా బ్రతుకగలము" అంటు తన ప్రసంగాన్ని ముగించాడు రాఘవ. అప్పటి దాకా నిశ్శబ్దంగా విన్న సభికులంతా ఒక్కసారిగా తేరుకుని హర్షద్వానాలు చేసారు. వారి అభివాదాలు, హర్షాతిరేకాలు చూసాక రాఘవకి అనిపించింది కనీసం వీరిలో కొంతమందైనా చలించారని, మనసు లోతుల్లోని ప్రేమను, అభిమానాన్ని అందరికి పంచుతారని. సంతృప్తిగా అక్కడి నుంచి వెళ్ళిపోయాడు. ✦

---

శ్రీ స్వామి దయానంద సరస్వతి వేదవేదాంగ పండితులు. ఆయన బాల్యమునందే తన జన్మను ఏ విధంగా సార్ధకము చేసుకొనవలెననే విషయము గురించి పరిపరి విధములుగా ఆలోచిస్తూ ఉండేవారు. ఈ క్రమంలో ఆయన అనేక గ్రంథములను అధ్యయనం చేసి తుదకు వేదములే సత్యములని, మార్గదర్శకములని తెలుసుకొన్నారు. వేదములను అభ్యసించవలెననే అభిలాషతో ఎన్నో కష్టనష్టములకు ఓర్చి, ఎన్నో ప్రదేశములు సంచరించి వేదములు మరియు వేదాంగముల యందు చక్కటి పాండిత్యమును సొంతం చేసుకున్నారు. వేదాంగములకు చక్కటి వివరణను 16 భాగాలలో సమగ్రంగా రచించారు. ప్రజలలోని మూఢనమ్మకములను, వేదముల పట్ల, భగవంతుని పట్ల ఉన్న అపోహలను తొలగించుచు, వైదిక ధర్మమును, వేదములను బోధించుచు తన జీవన పర్యంతము అనేక ప్రాంతములలో సంచరించారు. ఈ క్రమములో ఆయన 60 కి పైగా పుస్తకాలను రచించారు. ఋగ్, యజుర్వేదములకు భాష్యభూమికలు రచించారు. ఆయన రచనలలో ప్రముఖమైనది సత్యార్థప్రకాశము. ఈ గ్రంథము నుండి ప్రచురింపబడుచున్న క్రింది వ్యాసంలో డబ్బుకోసం, ఇతర లాభముల కోసం భగవంతుని పేరు పెట్టుకొని చాలా మంది ప్రజలను మోసము చేసిన వృత్తాంతములను తెలిపారు. ఇందులో (ఆయన రచనా శైలిలో) ప్రజలలోని మూర్ఖత్వమునకు ఆయన బాధపడిన తీరు, సత్యాసత్యములను నిరూపించి జనములో చైతన్యమును తీసుకొని వచ్చుటకు ఆయన పడిన తపన స్పష్టముగా కనిపిస్తాయి.

# మూర్తిపూజ

**సత్యార్థ ప్రకాశము, ఏకాదశ సముల్లాసము**

**- స్వామి దయానంద సరస్వతి**

**గత సంచిక తరువాయి భాగం....**

ప్రశ్న:- స్వామి నారాయణ మత మెట్లున్నది?

ఉత్తరము:- "యాదృశీ శీతలాదేవీ తాదృశో వాహన: ఖర:" 'శీతలాదేవి ఎలాంటిదో ఆమె వాహనమైన గాడిద కూడా అలాంటిదే' అన్నట్లు ధన అపహరణ మొదలగు వాటిలో గోసాయిగారి విచిత్రలీలలు ఎలాంటివో నారాయణ స్వామి మతమువి కూడా అలాంటివే.

చూడండి! సహజానందుడు అనేవాడు అయోధ్యకు దగ్గరలో ఉన్న ఒక గ్రామములో పుట్టాడు. అతడు బ్రహ్మచారియై గుజరాత్ కాఠియవాడ్, కచ్ఛ, భుజ్జ మొదలగు ప్రాంతాలలో తిరుగుచుండెను. ఈ ప్రాంతాలలో జనులు మూర్ఖులు, అమాయకులు. అతను "నేను ఈ జనాన్ని నాకు నచ్చిన మతములోకి దింపగలను" అని భావించి ఓ ముగ్గురు, నలుగురిని శిష్యులుగా చేసుకొన్నాడు.

పరస్పరం అందరు ఆలోచించుకొని వారి ద్వారా సహజానందుడు నారాయణుని అవతారమని, మహాసిద్ధుడని, భక్తులకు చతుర్భుజములతో సాక్షాత్తుగా దర్శనమిచ్చుచున్నాడని అక్కడి జనులకు ఆ శిష్యులు చెప్పసాగిరి.

ఒకప్పుడు కాఠియవాడలో దాదాఖాచరుడు అను ఒక జమీందారు ఉండెను. అతనితో ఈ శిష్యులు "చతుర్భుజ నారాయణుని దర్శనము చేసుకోవాలనే కోరిక మీకుంటే మేము సహజానందుల వారిని వేడుకొందుము అని చెప్పారు. దాదాఖాచరుడు అమాయకుడు కావున అతడు 'మంచిది కానివ్వండి అని వారితో అనెను. అపుడొక గదిలో సహజానందుడొక కిరీటమును తన తలపై ధరించుకొని, రెండుచేతులలో శంఖ చక్రములను ఉంచుకొని, ఆ చేతులను

పైకి జూచి నిలుచున్నాడు. ఇంకొకడు వాని వెనుక నిలబడి, తన రెండు చేతులను సహజానందుని చంకలలో నుండి దూర్చి ముందుకు చాచి, ఆ రెండుచేతులను గదాపద్మములను పట్టుకొని, చతుర్భుజమూర్తి ఆకారము కనవడునట్లు చేసెను. మిగిలిన శిష్యులందరు దాదాఖాచరునితో "మీరొకసారి కన్నులు తెరిచి చూసి, వెంటనే కళ్ళు మూసికొని, తత్క్షణమే ఇవతలకు వచ్చివేయవలెను, చాలా సమయము చూసినచో నారాయణునకు కోపము వచ్చు" నని చెప్పినారు. (తాము చేసిన కపటమును అతడు పరీక్ష చేయుగూడదని వారితలంపు) అప్పుడు అతనిని అక్కడకు పిలుచుకొనిపోయినారు. సహజానందుడు తళతళ మెరిసే జరీవస్త్రములను, పట్టుపీతాంబరమును ధరించి ఒక చీకటి గదిలో నిలుచున్నాడు. అతని శిష్యులు ఉన్నట్లుండి ఒక్కసారి దీపకాంతిచేత ఆ గది అంతా దేదీప్యమానమగునట్లు చేసారు. దాదాఖాచరుని కంటి ఎదుట చతుర్భుజ మూర్తినిలిచి ఉన్నట్లు కనబడెను. తత్క్షణమే శిష్యులు ఆ దీపములను ఆర్పి వేసిరి. అందరును నేలమీద పడి నమస్కారములు చేసిరి. వచ్చిన దారిలో కాక వేరే దారిలో దాదాఖాచరుని పిలుచుకొనివచ్చుచు, అతనితో, "మీభాగ్యము నేడుఫలించినది. మీరిక స్వామివారి శిష్యులు కండి" అని చెప్పగా అతడు మంచిది అట్లే కానివ్వండి అని సహజానందుని శిష్యుడైనాడు. ఇంతలో సహజానందుడు వస్త్రాలను మార్చుకొని వేరే గదిలో మెత్తమీద కూర్చొని దాదాఖాచరునికి కనిపించాడు. అప్పుడు ఆ శిష్యులు దాదాఖాచరునితో, "చూశారా! వీరీ క్షణములో అవతారము మార్చుకొని ఇక్కడ విరాజమానులై ఉన్నారు" అని చెప్పారు.

అప్పుడు దాదాఖాచరుడు పూర్తిగా వారి వలలో పడ్డాడు. అప్పటి నుండి ఈ మతము యొక్క వేరు గట్టిగా నాటుకుపోయింది. దాదాఖాచరుడు గొప్పజమీందారు కావడం వల్ల అక్కడే ఈ మతాన్ని స్థిరపరచుకొని ఆ సహజానందడు అక్కడక్కడ ఉపదేశాలు చేస్తూ తిరుగుచుండెను. ఎందరినో సాధువులను కూడా చేసాడు. అప్పుడప్పుడు ఒక సాధువు యొక్క కంఠనాడిని నులిమి, మూర్ఛ కలుగునట్లు చేసి వానిని సమాధిస్థునిగా చేసినాను అని జనులను మోసపుచ్చేవాడు. కాఠియావాడ్ ప్రజలు అమాయకులు కాబట్టి అతని టక్కులకు లోబడ్డారు. సహజానందుని మరణానంతరము అతని శిష్యులు అనేక అనర్థములు వ్యాపింపచేసారు.

ఈ విషయములో ఒక ఉదాహరణ ఇవ్వడం ఉచితమనిపిస్తుంది. అదేమిటంటే - ఒకడు దొంగతనం చేసి పట్టుబడ్డాడు. న్యాయాధీశుడు "వాని ముక్కు, చెవులు కోసివేయ"మని దండన విధించాడు. ముక్కును కోయగానే ఆ వంచకుడు నాట్యమాడుచు, గానముచేయుచు, నవ్వుట ప్రారభించెను. అది చూసి జనులు "నీవేల నవ్వుచున్నా"వని వానిని అడిగెను. దానికి వాడు, "అది చెప్పదగినదికాదు" అనెను, అది ఎటువంటి చిత్రము అని మరల వారు అడిగిరి? మహా అద్భుతమైన చిత్రము, నేనెప్పుడు చూడలేదని వాడు అనెను. అప్పుడు వారు "అది ఏమి చిత్రమో చెప్పాలి" అనిరి? దానికి వాడు, "ఆహా! సాక్షాత్తు చతుర్భుజ నారాయణుడు నా ఎదుట నిలిచియున్నాడు; నేనే ఆయనను చూసి కడుసంతోషముతో నాట్యమాడుచు పాటలు పాడుచున్నాను. ఇలా సాక్షాత్తు నారాయణుని దర్శనమగుచున్నందుకు నేనెంతో గొప్ప భాగ్యవంతుడను అని మురియుచున్నా" ననెను. 'మాకేల దర్శనమగుటలేదు? అని మరల వారు అడిగిరి. దానికి వాడు, మీ ముక్కు అడ్డముగా ఉన్నది. ముక్కు కోయించుకుంటే నారాయణుడు మీకు కనబడతాడు. లేకపోతేలేదు' అని బదులు చెప్పెను. వారిలో మూర్ఖుడొకడు, "ముక్కుతెగిపోయినా చింతలేదుకాని, నారాయణుని దర్శనము అవశ్యము చేసికోవాలని" నిశ్చయించుకొని, వానితో 'నా ముక్కుకోసి నారాయణుని చూపించు' అని అడిగెను. అప్పుడతడు వాని ముక్కు కోసి "నీవు కూడా నాలాగేచెయ్యి, లేకపోతే నీ బ్రతుకు, నా బ్రతుకు నవ్వులపాలగునుసుమా" అని వానిచెవిలో మంత్రమూదెను. పోయినముక్కు మరలరాదుగద! ఇక ఇట్లు చెప్పడమే మంచిదని ఊహించి వాడు కూడా, అందరి ముందు ఆడుతు, నవ్వుతు నాకు కూడా నారాయణుడు కనిపిస్తున్నా"డని చెప్పడం ప్రారంభించెను. ఇలా ఒకని వెంట ఒకడు వేయిమంది ముక్కులు కోసుకున్నవారు గుంపుగా చేరారు. ఈ వార్త అంతట మారుమ్రోగసాగింది.

వీరు తమసంప్రదాయమునకు "నారాయణదర్శి" అను పేరు పెట్టుకున్నారు. తెలివిలేని ఒక రాజు ఈ సమాచారమువిని వారిని రప్పించెను. రాజు వారిని చూసినప్పుడు వారు చాలా ఆనందంగా ఆడుతూ, పాడుతూ, నవ్వుతూ కనిపించారు. రాజు అదిచూసి, ఇదేమిటి? అని వారిని అడుగగా వారు ప్రత్యక్షముగా మాకు నారాయణుడు కనిపిస్తున్నాడు అని చెప్పారు.

రాజు:- మాకేల కానరాడు?

నారాయణదర్శి:- ముక్కు ఉన్నంతవరకు కనబడడు. మీరు ముక్కు కోయించుకుంటే మీకుకూడా నారాయణుడు ప్రత్యక్షముగా కనిపిస్తాడు.

రాజు వారి మాటలను నమ్మి ముక్కు కోయించుకోవడానికి మంచి ముహూర్తము చూడమని జ్యోతిష్కుని పిలిపించాడు. అప్పుడు అతడు, చిత్తం అన్నదాతా! దశమినాడు ప్రాత: కాలము ఎనిమిదిగంటలకు ముక్కుకోయించుకోవడానికి, నారాయణుని దర్శించడానికి మిక్కిలి మంచిముహూర్తము" అని చెప్పాడు. (భలే పోవుగారు, భలే! మీ పుస్తకాలలో ముక్కులు కోయించుకోవడానికి గూడా ముహూర్తాలు రాసి పెట్టారా! అయ్యో ఈ ధూర్తులను ఏమనాలి?!.)

అట్లా నిశ్చయించుకొని రాజు ఆ వేయిమంది ముక్కిడుల భోజనార్థము షడ్రషోపేతమైన సామాగ్రినిపంపెను. అప్పుడు, వారు అమిత ఆనందభరితులై ఆడుట, దుముకుట, పాడుట ఆరంభించిరి. కాని రాజుగారి మంత్రికి, ఇంకా కొందరు బుద్ధిమంతులకు ఇది రుచింపలేదు. ఆ రాజుగారికంటె నాలుగు తరములకు పూర్వము మంత్రిగా ఉన్న ఒక తొంభై సంవత్సరముల వృద్ధుడు ఉండెను. ఆ సమయములో మంత్రిగా ఉన్న అతని మునిమనుమడు ఆ వృద్ధుడికి అంటే తన ముత్తాతకు ఈ వృత్తాంతము వినిపించెను. అప్పుడు ఆ వృత్తాంతము విన్న ముసలిమంత్రి "వారు వంచకులు, నన్ను రాజు వద్దకు తీసికొనివెళ్ళు" అనెను. మంత్రి ఆ వృద్ధమంత్రిని రాజు దగ్గరకు తీసుకుపోయెను. రాజు మహా సంతోషముతో ఆ వృద్ధమంత్రికి ముక్కిడుల గురించి చెప్పెను. ఆ వృద్ధ మంత్రి రాజుచెప్పినదంతా విని, 'వినుడు మహారాజా! పరీక్షించుటకు పూర్వము శీఘ్రపడరాదు పిమ్మట పశ్చాత్తాపము కలుగును' అనెను.

రాజు:- ఆ వేయి మంది మనుష్యులు అబద్ధము చెప్పుదురా ఏమి?

మంత్రి:- అబద్ధము చెప్పుచున్నారో, నిజమే చెప్పుచున్నారో పరీక్ష చేయనిదే ఇది నిజము, ఇది అబద్ధమని చెప్పరాదు.

రాజు:- ఏ ప్రకారముగా పరీక్ష చేయాలి?

మంత్రి:- విద్యా, సృష్టిక్రమము, ప్రత్యక్షాది ప్రమాణాలతో

రాజు:- చదువనివాడెట్లు పరీక్ష చేయగలడు?

మంత్రి:- విద్వాంసుల సాంగత్యము వలన జ్ఞానమును వృద్ధి పరచుకొని

రాజు:- విద్వాంసుడు చిక్కని పక్షములో?

మంత్రి:- పురుషార్థికేదియు దుర్లభముకాదు.

రాజు:- ఎట్లు చేయాలో మీరే చెప్పండి?

మంత్రి:- నేను ముసలివాడిని. ఇంటిలోనే కూలబడి ఉంటాను. ఇక కొన్ని దినములే జీవిస్తాను. కావున మొదట నేను పరీక్షించెదను. పిమ్మట తాము ఉచితమని తోచిన అట్లే చేయవచ్చును.

రాజు:- ఇది బాగున్నది. సిద్ధాంతిగారు! మంత్రిగారి కొరకు ముహూర్తము చూడండి?

జ్యోతిష్కుడు:- మహారాజుగారి ఆజ్ఞప్రకారము ఈ శుక్ల పంచమినాడు పదిగంటలకు సుముహూర్తము ఉన్నది.

ఆ నియమింపబడిన పంచమిరాగానే ఆనాడు ఎనిమిది గంటలకు ఆ వృద్ధమంత్రి రాజుగారి వద్దకు వచ్చి, మనము అచ్చటికి రెండు మూడు వేల సైన్యమును కూడా మనతో తీసికొని వెళ్ళవలెను అనెను.

రాజు:- అచ్చట సైన్యముతో ఏమి ప్రయోజనము?

మంత్రి:- తమకు రాజ్యవ్యవస్థ తెలియదు. నేను చెప్పినట్లు చేయండి.

రాజు:- 'మంచిది వెళ్ళి సైన్యమును సిద్ధపరచండి' అని ఆజ్ఞాపించెను.

సైన్యము సన్నద్ధముకాగానే తొమ్మిది గంటలకు రాజు వాహనమును ఎక్కి అందరిని వెంట పెట్టుకొని పోయెను. వీరినందరిని చూసి ఆ ముక్కిడులు ఆడుట, పాడుట ఆరంభించారు. వీరందరు అచ్చటికి పోయి కూర్చొనిరి. వారిలో మొదట ముక్కిడియై యీ సాంప్రదాయమును నడిపించిన మహంతును పిలిచి, "నేడు మంత్రిగారికి నారాయణుని దర్శనము చేయింపుడు" అనగా వాడు మంచిదని చెప్పి, పదిగంటల సమయముకాగానే, ఒక మనుష్యుడు ఒక పళ్ళెమును ముక్కుక్రింద పట్టి ఉండగా తీక్షణమైనకత్తితో మంత్రిగారి ముక్కు కోసి ఆ పళ్ళెములో పడవేసెను.

అపుడు ఆ మంత్రి ముక్కునుండి నెత్తురుకారసాగెను. ముఖము వెల్లబోయెను. అయిన ఆ వంచకుడు మంత్రిగారిచెవిలో "మీరు కూడ నవ్వుచు నారాయణుడు కనబడుచున్నాడని చెప్పండి; కోసిన ముక్కు మళ్ళీరాదు; మీరు అట్లు చెప్పకపోయిన మీకు తలవంపు గలుగును. అందరు మిమ్ముల చూచి హాస్యముచేయుదురు." అను మంత్రమును ఉపదేశించి, దూరముగా తొలగిపోయెను.

పాపము మంత్రిగారు తనచేతిగుడ్డతో గాయమును ఒత్తిబట్టుకొనెను. అప్పుడు రాజు అతనితో "నారాయణుడు కనిపిస్తున్నాడా? లేదా?" అని అడిగెను. అతడు, "ఏమి కనపడదు, వ్యర్థముగా ఈ ధూర్తుడు మోసపుచ్చి వేలమందిని పాడుచేసినాడు, అంతా అబద్ధమే" అని రాజు చెవిలో చెప్పెను. దానితో రాజు ఇపుడేమి చేయవలెను అని మంత్రిని అడిగెను. అతడు "వీరికి కఠినదండన విధింపవలెను.

జీవితాంతము వీరిని చెరసాలలో ఉంచాలి. వీరిని అందరిని చెరపిన ఈ దుర్మార్గుడిని గాడిదమీద ఎక్కించి మహాదుర్దశతో చంపాలి" అని రాజుతో చెప్పెను.

రాజు మంత్రి గుసగుసలాడుట ఆరంభించగానే ఆ ముక్కిడులకు భయము పుట్టి పలాయన సూత్రమును పఠింపదలచిరి. కాని నలుపక్కల వారిని సైన్యము ముట్టడించి ఉన్నందున పారిపోవడానికి వీలు దొరకలేదు. అప్పుడు 'వీరందరిని పట్టి కాళ్ళకు సంకెళ్ళను వేయండి; ఈ దుర్మార్గుని ముఖానికి మసిపూసి నల్లగా చేసి గాడిదమీద ఎక్కించి, వీని మెడలో పాత చెప్పుల దండను వేసి అంతటా తిప్పుతూ పిల్లవాండ్రచేత మన్ను, బూడిద వీనిమీద చల్లించుచూ, నాలుగు బాటలు కలిసినచోట్లలో ఆపి చెప్పులతో కొట్టించుచు, కుక్కలచేత వీని దేహమును తునాతునకలు అగునట్లుచేసి, వీనిని చంపవలెను. అలా చేయకపోతే వీరు మరల ఇతరులను కూడ ఇలాగే మోసపుచ్చుతారు' అని రాజు తన భటులకు ఆజ్ఞాపించెను. వారట్లే చేసిరి. ఆ ముక్కిడుల సంప్రదాయము అంతటితో అంతరించెను.

ఈ విధముగానే వేద విరోధులందరు ఇతరుల ధనమును అపహరించుటలో చతురులై యున్నారు. సాంప్రదాయకుల మోసాలు ఇలాగే ఉంటాయి. స్వామి నారాయణ మతస్థులు డబ్బు లాగడానికి నానావిధములైన కపట కృత్యములు చేస్తున్నారు. మూఢులను ఎందరినో మోసగించడానికి, వారు మృతినొందినప్పుడు, వారితో సహజానందులు తెల్లని గుర్రమునెక్కి మోక్షస్థానమను స్వర్గమునకు తీసికొనిపోవడానికి వచ్చాడని ప్రతిదినము ఈ మందిరమునకు ఒక సారియైన వచ్చి పోవాలని నియమము పెట్టారు.. **- సశేషం**

---

# రవీంద్రనాథ్ ఠాగూర్

**(ఆగస్టు 6వ తేదీ శ్రీ రవీంద్రనాథ్ ఠాగూర్ వర్ధంతి సందర్భంగా)**

**- సిలువేరు సుదర్శన్**

శ్రీరవీంద్రనాథ్ ఠాగూర్ బెంగాల్‌లోని ఓ సంపన్న కుటుంబంలో 1861లో జన్మించారు. ఆయన తాత గారైన శ్రీద్వారకానాథ్ ఠాగూర్‌ని ప్రిన్స్ అనేవారు. శ్రీరాజా రామమోహనరాయ్ కంటే బాగా చిన్నవాడైనా ఆయనకు ఆప్త మిత్రుడు. ఆయన పెద్దకుమారుడు శ్రీదేవేంద్రనాథ్ ఠాగూర్ (1817-1905). శ్రీరామమోహన్‌రాయ్ స్థాపించిన బ్రాహ్మసభను క్షీణావస్థనుంచి ఉద్ధరించి బ్రహ్మసమాజ్‌గా తీర్చిదిద్దారు. ఆయన ఆధ్యాత్మిక నిష్ఠ కారణంగా మహర్షి అనే బిరుదు వచ్చింది. దేవేంద్రనాథ్ 15 మంది సంతానంలో 14వ వాడు శ్రీ రవీంద్రనాథ్.

శ్రీ రవీంద్రనాథ్‌కి స్కూలులో చదువు సాగనందున ఇంటి వద్దనే చదువు చెప్పించారు. బాల్యం నుంచే కవిత్వం వ్రాస్తూ ఉండేవారు. 1878లో అతడిని పై చదువులకు ఇంగ్లండ్ పంపించారు. అక్కడ 18 నెలలు మాత్రం ఉండి, చదువు సాగక తిరిగివచ్చారు. ఇరవై రెండవ యేట తనకంటే పదకొండేళ్ళు చిన్నదైన, సామాన్య కుటుంబానికి చెందిన మృణాళిని దేవిని వివాహం చేసుకున్నాడు. ఆయన సంతానంలో చివరకు మిగిలింది ఒక కుమారుడు, ఒక కుమార్తె.

యవ్వన ప్రాదుర్భావ కాలం నుంచి మొదలుపెట్టి రవీంద్రుని లేఖిని నుంచి పుంఖాను పుంఖాలుగా కవితా సంకలనాలు, దీర్ఘ కవితలు, పాటలు, నాటకాలు, నవలలు, చిన్న కథలు తాత్విక, సాంఘిక, రాజకీయ విషయాలపై ఎడతెగకుండా వెలువడ్డాయి. ఠాగూర్ కుటుంబం ప్రచురించే భారతి, బాలక్, సాధన మొదలైన పత్రికలలో ఆయన రచనలు వెలువడేవి. బెంగాలీ కథను తీర్చి దిద్దిన ఘనత శ్రీరవీంద్రునిదేనని పలువురు భావిస్తారు.

దైవధ్యానానికి, ఏకాంత ప్రార్థనలకు అనువైన స్థలంగా బోల్పూర్ అనే గ్రామ సమీపంలో 26 ఎకరాల స్థలంకొన్నారు. దానికి శాంతినికేతన్ అని నామకరణము చేసాడు. అక్కడ 1901లో ఓ పాఠశాల ప్రారంభించారు. అయిదుగురు (తనతో కలిపి) ఆచార్యులతోను, అయిదుగురు విద్యార్థులతో ఆ పాఠశాల ప్రారంభమైంది. అక్కడ ప్రాచీన కాలపు ఋషి వాటికలలోని గురుకులాలను పోలిన వాతావరణంలో ఆటపాటలతో పాఠాలు చెప్పాలి. ప్రతీది తమంతటతాము పరిశోధించి తెలుసుకునేటట్టు చేయాలి. నిజమైన ఉత్తమ గురువు ప్రకృతేనని నమ్మి బోధించేవారు. చెట్లకిందనే క్లాసులు నిర్వహించేవారు. సంగీతం, నృత్యం, చిత్రలేఖనం కళలను కూడా పిల్లల అభిరుచిని బట్టి బోధించడం జరిగేది.

1921 లో సర్వమానవ సహోదరత్వపు ఆదర్శంతో వివిధ దేశాల విద్యార్థులను ఆకర్షించి ఒక అంతర్జాతీయ

విద్యాకేంద్రంగా తీర్చిదిద్దే ఆశయంతో "విశ్వభారతి" అనే ఒక విశ్వవిద్యాలయాన్ని కూడా శ్రీ రవీంద్రుడు స్థాపించారు. దాని ఆదర్శ సూత్రం "యత్ర విశ్వమ్ భవతి ఏక నీడమ్" - (ఎక్కడ విశ్వమంతా ఒకే కులాయమో). ఆ తర్వాత గ్రామీణ పరిశ్రమలను, హస్తకళలను ప్రోత్సహించడానికి వాటికి సంబంధించిన విద్యలను బోధించే "శ్రీనికేతన్"ను శ్రీ రవీంద్రుడు స్థాపించాడు. 1913లో తనకు నోబెల్ బహుమతి ద్వారా లభించిన ధనాన్ని శాంతినికేతన్ నిర్వహణకే వినియోగించాడు. ఆయన తదనంతరం అంతరించకుండా ఆ సంస్థలు భారత ప్రభుత్వపు ఆదరణతో ఈ నాటికీ చక్కగా నడుస్తూ ఉండడం విశేషమే. రవీంద్రుని భార్య శ్రీమతి మృణాళిని దేవి 1902లో చనిపోయింది. తండ్రి దేవేంద్రనాథ్ 1905లో 88 వ ఏట పండు ముదుసలిగా కాలధర్మం చెందారు. బెంగాల్‌లో గొప్పకవిగా, రచయితగా ఠాగూర్ పేరు మారుమ్రోగుతున్నది. 1912లో ఆయన అస్వస్థుడయ్యాడు. 'గీతాంజలి' పేరుతో మొత్తం 103 వచనానువాద కవితలను ఇండియా సొసైటి ప్రచురించింది.

1913 సెప్టెంబర్‌లో ఇంగ్లండ్, అమెరికా పర్యటనలు పూర్తి చేసుకొని ఠాగూర్ ఇండియా తిరిగి వచ్చారు. ఆ ఏడాది ఆఖరులో "గీతాంజలి" కవితా సంపుటికిగాను ఠాగూర్‌కు నోబెల్ సాహిత్య బహుమతి ప్రకటించారు. ఠాగూర్‌కు ఆ బహుమతి ప్రధానం చేసేనాటికి మహాకవి యేట్స్‌కు అదిరాలేదు. బెర్నార్డ్‌షా వంటి బ్రిటీషు రచయితలు, యూరోపియన్ మేధావులు అభిమానులయ్యారు. వారి ఆహ్వానాలందుకొని 11 సార్లు ప్రపంచయాత్ర చేశారు. బ్రిటీష్ ప్రభుత్వం ఆయనకు సర్ బిరుదు బహుకరించింది. అయితే 1919 ఏప్రిల్ 13వ తేదీన అమృత్ సర్, జలియన్ వాలా బాగ్‌లో ఘోర మారణకాండకు నిరసనగా సర్ బిరుదును విసర్జించారు.

1885 లో భారత జాతీయ కాంగ్రెస్ స్థాపన జరిగింది. ఒక దేశభక్తి గీతం వ్రాసి పాడారు. 1898 లో సెడిషన్ బిల్ ప్రవేశపెట్టగా దాన్ని వ్యతిరేకిస్తూ వ్రాశారు. 1905లో వైస్రాయి లార్డ్ కర్జన్ బెంగాల్‌ను విభజించినప్పుడు దానికి వ్యతిరేకంగా జరిగిన వందేమాతరం ఉద్యమంలో పాల్గొన్నారు. అది హింసారూపం ధరించగా తప్పుకున్నారు.

కలకత్తాలో 1911లో జరిగిన జాతీయ కాంగ్రెస్ మహా సభలో ఠాగూర్ "జనగణమన అధి నాయక జయహే" అనే గీతం ఎలుగెత్తి ఆలపించారు. భారత భాగ్యవిధాత అయిన ఈశ్వరుడికి అంకితంగా వ్రాసిన గీతం ఇది. నెహ్రూ దాన్ని మన జాతీయ గీతంగా జాతిచేత అంగీకరింపజేసారు. గాంధీని మహాత్ముడుగా సంబోంధించిన మొదటివారిలో ఒకరు ఠాగూర్. ఠాగూర్‌ను గురుదేవుడుగానే గాంధీజీ ఎప్పుడూ సంబోధించేవారు. 1915లో గాంధీజీ ఇండియా రాగానే మొదటగా కలుసుకున్న వారిలో ఠాగూర్ ఒకరు. 1932లో గాంధీజీ కమ్యూనల్ అవార్డ్‌కు నిరసనగా నిరాహార దీక్ష పూనినప్పుడు యరవాడ జైలులో సందర్శించారు. గాంధీ దీక్ష విరమించినప్పుడు స్వయంగా నారింజరసం అందించారు. ఠాగూర్ వృద్ధాప్యంలో తన విద్యాసంస్థలకు విరాళాల కోసం దేశయాత్ర చేస్తున్నప్పుడు ఆ వయస్సులో ఆయన పర్యటించడం చూసి బాధపడి గాంధీజీ ఆయనకు ఒక అజ్ఞాత అభిమాని ద్వారా 50 వేల రూపాయలు విరాళం అందజేశారు. ఠాగూర్ కడసారి గాంధీజీని కలసినప్పుడు 'నా విద్యా సంస్థల భారాన్ని మీకు అప్పగిస్తున్నానని" చెప్పారు. 1921లో గాంధీజీ సహాయ నిరాకరణోద్యమం ప్రారంభించగా ఠాగూర్ సమర్థించలేదు. గాంధీజీ స్వయంగా శాంతినికేతన్ వచ్చి సహకారం అర్థించగా ఠాగూర్ తిరస్కరించారు. చరఖా వడకడం ద్వారా స్వాతంత్ర్యం వస్తుందంటే తాను నమ్మలేనని అన్నారు. ఠాగూర్ అంతర్జాతీయవాది.

1937 నుంచి ఆయన ఆరోగ్యం క్షీణించసాగింది. 1941 ఆగష్టు 7వ తేదీన ఆయన దీర్ఘరుగ్మత తర్వాత శాశ్వతంగా కన్నుమూశారు. ఠాగూర్ మరణంతో భారత చరిత్రలో ఒక శకం ముగిసినట్టయింది. జీవించి ఉండగానే ప్రపంచ ఖ్యాతి పొందిన ఠాగూర్ కీర్తి మరణానంతరం ఇనుమడించిందేగాని వన్నెతరగలేదు. ఠాగూర్ కవిత్వాన్ని - ముఖ్యంగా గీతాంజలి కవితలను మిస్టిక్ కవిత్వంగా పేర్కొనవచ్చు. 'రబీంద్ర సంగీత్' పేరుతో ఆయన గీతాలు నేటికి బెంగాళ్‌లో బహుళ ప్రచారంలో ఉన్నాయి.

రవీంద్రుని మతవిశ్వాసాలు తండ్రి నుంచి వచ్చినవే. బ్రాహ్మసమాజంవారు ఏకేశ్వరోపాసకులు; విగ్రహారాధనకు వ్యతిరేకులు. రవీంద్రుడు కూడా బ్రహ్మధర్మమును చాలా వరకు పాటించాడు. ఇంత అందమైన ప్రపంచానికి సృష్టికర్త ఈశ్వరుడే అని ఆయన అంటారు. భగవంతుడిని ఆలయంలో, సృష్టిలోని మరి ఏ పదార్థమునందు పొందలేమని, మృత్యువు భయపడదగినది కాదని, జననం ఎంత సహజమో మరణం అంత సహజం అని

పునరుద్ధాటించారు. వ్యక్తి మోక్షం మానవజాతి సమిష్టి మోక్షంతో ముడిపడి ఉందని ఠాగూర్ విశ్వసించారు. లోకాస్సమస్తస్సుఖినో భవంతు అని కోరుకునేది భారతీయ సంస్కృతిలోని విశ్వ మానవతావాదం. ఠాగూర్ దానినే ప్రబోధించారు. వర్ణ వ్యవస్థను నిరసించారు.

మహర్షి దేవేంద్రనాథ్ ఠాగూర్ బ్రహ్మధర్మ ఆచార్యులు. ఆయన ఉన్నతమైన విలువలు, ఉత్తమమైన ఆధ్యాత్మిక భావనలు కలిగిన మహనీయులు. భగవంతుని తత్త్వములను, నియమములను చక్కగా అర్థము చేసుకొని ఆచరించిన పరమయోగీంద్రులు. శ్రీ దేవేంద్రనాథ్ రచించిన అమూల్యమైన గ్రంథరాజము "బ్రాహ్మధర్మము". దీనిలో దాదాపుగా మూడు వందల వేద, ఉపనిషత్ మంత్రములు గలవు. ప్రథమ ఖండములోని పదునాలుగు అధ్యాయములు ఆధ్యాత్మిక విషయములను తెలుపగా, చివరి రెండు అధ్యాయములు నైతిక విలువల గురించి తెలుపును. ధర్మజీవనము యొక్క ప్రాముఖ్యతను ప్రశంసించుచు, ధర్మజీవనమును ఎన్నడు పరిత్యజించరాదని హెచ్చరించును. ధర్మమొక్కటే ఎప్పటికి విడువని ఆత్మబంధువని కావున మనిషి తనకు తాను సహాయము చేసుకొనుట కొరకు మరియు పరులను ఉద్ధరించుట కొరకు ధర్మమును ఆచరింపవలెనని ప్రబోధించును. ఈ గ్రంథము యొక్క తెలుగు అనువాదమును ప్రచురించుచున్నాము.

# బ్రాహ్మధర్మము

## ప్రథమ ఖండము - నాల్గవ అధ్యాయము

**- మహర్షి దేవేంద్రనాథ్ ఠాగూర్**

**గత సంచిక తరువాయి భాగం....**

**1. మూలము (శ్లోకము:)**

**శ్రోత్రస్య శ్రోత్రం మనసో మనో యద్వాచో హ**
**వాచం స ఉ ప్రాణస్య ప్రాణశ్చక్షుషశ్చక్షుః 1**
**(కేన- 1. ఉ ఖం. 1బివా.)**

ప్రతి పదార్థము: యత్ = ఏది (ఎవ్వడు), శ్రోత్రస్య = చెవికి, శ్రోత్రం = వినికిడినిచ్చినవాడో, మనస: = మనస్సునకు, మన: = ఆలోచననిచ్చినవాడో, వాచ: = వాక్కునకు, వాచం హ = వాగ్శక్తినిచ్చినవాడో, ప్రాణస్య = ప్రాణమునకు, ప్రాణ: = చేతననిచ్చినవాడో, చక్షుష: = నేత్రమునకు, చక్షు: = చూపునిచ్చినవాడో, స ఉ = ఆయనే పరమేశ్వరుడు.

తాత్పర్యము: పరమేశ్వరుడే చెవులకు వినేశక్తిని, మనస్సుకు ఆలోచనను, వాక్కుకు వాగ్శక్తిని, కన్నుకు చూసే శక్తిని, ప్రాణమునకు చేతనను ఇచ్చాడు.

వ్యాఖ్యానము: సమస్త విశ్వమును సృష్టించిన పరమేశ్వరుడు మనిషి ఇంద్రియములకు ఆయా సామర్థ్యములను ప్రసాదించెను. అనగా కన్నులకు చూసే శక్తిని, చెవులకు వినే శక్తిని, వాక్కునకు మాటను, మనస్సునకు ఆలోచనను, ప్రాణానికి చేతనను పరమేశ్వరుడు ప్రసాదించెను. అట్టి పరమేశ్వరుడిని ఇంద్రియములచే ఆయనను ఎప్పటికి పూర్తిగా గ్రహించలేమని, చేరుకోలేమని ఈ శ్లోకం స్పష్టంగా వివరిస్తుంది.

వివరణ: పరబ్రహ్మమును గురించి మానవుడు పొందగలిగిన జ్ఞానమును గురించి నాలుగవ ప్రకరణము వివరిస్తుంది. ఇంద్రియములతో పరమేశ్వరుడిని తెలుసుకొనుట అసాధ్యమని ఈ వాక్యము స్పష్టము చేయుచున్నది. ఈ మంత్రము యొక్క భావమును తరువాత వివరించిన శ్లోకములలో మరింత వివరముగా విశదీకరించారు. ఈ మంత్రములోని చివరి భాగమును ఈ వాక్యమునుండి విడదీసి మహర్షి అధ్యాయాంతమున జేర్చి యున్నాడు.

**2. మూలము (శ్లోకము:)**

**న తత్ర చక్షుర్గచ్ఛతి న వాగ్గచ్ఛతి నో మనో న**
**విద్మోన విజానీమో యథైతదను శిష్యాత్, అన్య**
**దేవ తద్విదితాదథో అవిదితా దధి ఇతి శుశ్రుమ**
**పూర్వేషాం యే న స్తద్వ్యాచచక్షిరే. 2**
**(కేన- 1. ఉ ఖం. 3బివా.)**

ప్రతి పదార్థము: తత్ర = అచ్చటకి (బ్రహ్మవద్దకు) చక్షు: = నేత్రము, న గచ్ఛతి = పోనేరదు, వాక్ = వాక్కు, న గచ్ఛతి = పోనేరదు. నో మన: = మనస్సు కూడా పోలేదు, న విద్మ: = ఎవరు కూడా బ్రహ్మమును గూర్చి పూర్తిగా ఎప్పటికి తెలుసుకోలేరు, ఏతత్ = దీనిని (ఈ బ్రహ్మము), విదితాత్ = మాకు తెలిసినదానికంటె, అన్య దేవ = భిన్నము, అవిదితాత్ = మాకు తెలియనిదానికంటె, అధి = భిన్నము, అధికము, తత్ = దానిని (ఇట్టి బ్రహ్మవిషయమును గూర్చి) యే = ఏ ఆచార్యులు అయినా, ఎవరైనా, న విజానీమ: = పూర్తిగా ఎరుగరు, తెలుసుకోలేరు; తత్ = అయ్యది (బ్రహ్మమును గూర్చి) న: = మాకు, పూర్వేషాం = పూర్వులైన ఆచార్యులు, వచనం = చెప్పిన, వ్యాచచక్షిరే = వాక్యములు, ఇతి = ఈ విధముగా మేము, శుశ్రుమ: = విని ఉంటిమి,

యథా = అదే విధముగా, అనుశిష్యాత్ = శిష్యులకు ఉపదేశింపవలయును.

**తాత్పర్యము:** "పరబ్రహ్మమును నేత్రములు చూడలేవు, ఆయనతో వాక్కు మాట్లాడలేదు, ఆయనను గురించి మనసు ఊహించలేదు, పూర్తిగా ఆలోచించలేదు, మనిషికి తెలిసిన విషయముల కంటే, తెలియని విషయముల కంటే కూడా ఆయన చాలా అధికుడు, ఆయనను గురించి ఏ ఆచార్యుడైనా, ఎవరైనా ఎప్పటికి మొత్తం తెలుసుకోలేరు" అని "తన పూర్వీకులైన ఆచార్యులు, విద్వాంసులు చెప్పారని, తాను వారి దగ్గర విని తాను, తెలుసుకున్నదానినే చెప్తున్నానని" ఋషి తన శిష్యులకు ఈ మంత్రము ద్వారా బ్రహ్మమును గూర్చి ఉపదేశించుచున్నాడు.

**వ్యాఖ్యానము:** ఇంద్రియముల సహాయముతో మనము గ్రహించగల, ఆనందించగల, అనుభవించగల అన్ని పదార్థములకంటే పరమేశ్వరుడు అధికుడు, భిన్నమైనవాడు. ప్రపంచములో మనము చూడగలిగినవి - చూడలేనివి, వినగలిగినవి - వినలేనివి, ఊహించగలిగినవి - ఊహించలేనివి, గ్రహించగలిగినవి-గ్రహించలేనివి ఎన్నో వస్తువులు, పదార్థములు ఉన్నాయి. కానీ పరమేశ్వరుడు వీటన్నింటికి మరియు మరింకెన్నింటికో కూడా సృష్టికర్త, ఆశ్రయదాత, నియంత, నిర్వాహకుడు మరియు యజమాని. ఆయన వీటన్నింటికి అతీతుడు.

**వివరణ:** మనము కన్నులతో ఎన్నో విషయములను చూడగలుగుతాము, తెలుసుకోగలుగుతాము. కన్నులకు అట్టి శక్తిని ప్రసాదించిన వాడు పరమేశ్వరుడు. ఆయనను ఈ కన్నులతో ఎప్పటికీ చూడలేము. కన్నులతో చూడగలిగేది ఏదీ కూడా భగవంతుడు కాజాలదు. అలాగే మనిషికి వినికిడి సామర్థ్యాన్ని ప్రసాదించింది పరమేశ్వరుడు. అట్టి ఈశ్వరుడిని తన చెవులతో మనిషి గ్రహించలేడు. మనిషి వినగలిగేది ఏదీ కూడా ఎప్పటికీ పరమేశ్వరుడు కాజాలదు. మనిషికి ఆలోచన శక్తినిచ్చింది పరమేశ్వరుడు. మనిషి ఆలోచనలలో నుంచి పుట్టుకు వచ్చింది ఏదీ పరమేశ్వరుడు కాజాలదు. అనగా "పరమేశ్వరుడు ఇలా ఉంటాడేమో" అనే ఊహాలతో మనిషి రాసుకున్న పుస్తకాలు, వేసుకున్న బొమ్మలు, అల్లుకున్న అవతారాలు లాంటి వాటన్నింటికి పరమేశ్వరుడు అతీతుడు. ఆయన అవ్యక్తుడని అగ్రాహ్యుడని (ఇంద్రియములచే గ్రహించలేని వాడు) వేదములో అనేక మార్లు తెలిపారు.

సృష్టిలో అనేకరకముల పదార్థాలు ఉన్నాయి, మనుషులు అందులో కొన్నింటిని చూడగలుగుతారు, తెలుసుకోగలుగుతారు, మరికొన్నింటిని కొన్ని వస్తువుల సహాయంతో చూడగలుగుతారు, తెలుసుకోగలుగుతారు. కొన్నింటి గురించి చదివి తెలుసుకోగలుగుతారు, వేరే వ్యక్తుల సహాయంతో తెలుసుకోగలుగుతారు, ఇలా రకరకాల వస్తువులు, వ్యక్తుల గురించి వివిధ రకాలుగా మనుషులు తెలుసుకోగలుగుతారు, అయితే సృష్టిలోని ఎన్నో రహస్యాలను మానవుడు నేటికీ ఛేదించలేకపోయాడు, తెలుసుకోలేక పోయాడు. మనిషి గ్రహించవలసిన విషయం ఏమిటంటే సమస్త సృష్టికి అధిపతి, సృష్టికర్త పరమేశ్వరుడు. ఆయన అనుగ్రహము వలననే ఎవరైనా ఏ విషయమునైనా తెలుసుకోగలుగుతారు. అనగా మనిషికి తెలిసిన దానికైనా, తెలియని దానికైనా అధిపతి, సృష్టికర్త పరమేశ్వరుడే. అందువలన ఈ సృష్టిలోని దేనిని కూడా మనిషి పరమేశ్వరుడని భావించలేడు, వ్యక్తీకరించలేడు, ఉపాసించలేడు. అందుకే ఈ మంత్రములో విద్వాంసులు, వైదికాచార్యులు తమకు తెలిసిన దానికంటే మరియు తెలియనిదాని కంటే కూడా పరమేశ్వరుడు భిన్నుడని, ఆయనను గురించి ఏ ఆచార్యుడు కూడా పూర్తిగా ఎప్పటికి చెప్పలేడని స్పష్టంగా చెప్పారు.

కాబట్టి పరమేశ్వరుడిని గురించి ఎవరు ఎప్పటికి పూర్తిగా చెప్పలేరని తెలుసుకొని "నాకు అన్నీ తెలుసు" అన్న అహంకారమును వీడి వినయముతో పరమేశ్వరుడిని జ్ఞానము కొరకై ప్రార్థించవలెను. అంతేకాదు కొంతమంది డాంబికవాదులు తాము ఈశ్వర స్వరూపులమని, తాము పరమేశ్వరుడిని దర్శించినామని చెప్పేవన్ని అసత్యములని, మోసపూరితములని కూడా గ్రహించవలెను.

ఈ వాక్యములో ప్రాచీనులైన ఆచార్యులనగా వేదవిదులు, బ్రహ్మజ్ఞానమును గడించి, తమ శిష్యులకు ఉపదేశించిన పండితులని అర్థము చేసుకొనవలెను.

**3. మూలము (శ్లోకము:)**

**యద్వాచానభ్యుదితం యేన వాగభ్యుద్యతే తదేవ**
**బ్రహ్మత్వం విద్ధి నేదం యదిదముపాసతే. 3**

**(కేన - 1. ఉ ఖం. 4 -వా.)**

**ప్రతి పదార్థము:** యత్ = దేనినైతే (ఎవరినైతే), వాచా = వాక్కు చేత, అనభ్యుదితం = తెలుపజాలమో, యేన = మరియు దేనిచేత (ఎవరి చేత), వాక్ = వాక్కు, అభ్యుద్యతే = పలుకబడుచున్నదో, తదేవ = దానినే, బ్రహ్మ = బ్రహ్మము (అని), త్వం = నీవు, విద్ధి = తెలిసికొనుము, యత్ = దేనిని, ఇదం = ఇది (బ్రహ్మమని), ఉపాసతే = పూజించుచున్నారో, ఇదం = ఇది (అట్టిది), తన్న = అది(బ్రహ్మము) గాదు.

**తాత్పర్యము:** వాక్కుకి శక్తిని ఇచ్చిన వాడు పరమేశ్వరుడు. అట్టి పరమేశ్వరుడి గురించి వాక్కు ద్వారా ఎప్పటికి పూర్తిగా

వర్ణించలేము. ప్రజలంతా ఇందుకు భిన్నంగా మాటలతో వర్ణించబడే దానిని పరమేశ్వరుడని ఉపాసిస్తున్నారు. కానీ అది పరమేశ్వరుడు కాదని తెలుసుకొనుము.

**వ్యాఖ్యానము:** పరమేశ్వరుడు అనుగ్రహించి శక్తిని ఇచ్చిన మేరకు మాత్రమే మనిషి చేయగలుగుతాడు. ఇంద్రియములకు పరమేశ్వరుడిని తెలుసుకోగల శక్తిలేదు. మనిషికి తెలిసిన భాష, లిపి, వ్యాకరణము ఏవీకూడా పరమేశ్వరుడిని వర్ణించలేవు.

**వివరణ:** వేదముల యందు ఏవైతే పరమేశ్వరునికి సంబంధించిన స్తుతులు, ఆయన యొక్క గొప్పతనముల వర్ణనలు కలవో వాటిని మాత్రమే మానవుడు అర్థము చేసుకోగలుగుతాడు, వర్ణించగలుగుతాడు, బోధించ గలుగుతాడు. కాబట్టి ప్రజలు వర్ణించి, కల్పించి, ఉపాసించునటువంటి జలము, వాయువు, అగ్ని, శిలలు, పశువులు, పక్షులు, వృక్షములు, లతలు, సూర్య, చంద్ర, గ్రహ నక్షత్రములు ఏవీ కూడా పరమేశ్వరుడు కాజాలదు, దేవదేవీగణముల ప్రతిబింబములు కూడా పరమేశ్వరుడు కాదు. అంతేకాక మనుషులలో కొంచెం ఎక్కువ తెలివి ఉన్నవారిని, బుద్ధిమంతులను మిగిలిన వారు పరమేశ్వర అవతారములుగా, అంశలుగా, మధ్యవర్తులుగా భావించి ఉపాసించుట పరిపాటి, కాని అది కూడా పరమేశ్వర ఉపాసన కాజాలదు. ఉదాహరణకు ఒక గొర్రెల మందలో అనింటికంటే పెద్ద గొర్రెను మిగిలిన గొర్రెలు తమ సృష్టికర్త అని అనుకొనుట ఎలా తప్పో అదేవిధముగా ఒకేరకముగా జన్మించబడి, ఒకే విధముగా జీవిస్తు, కేవలము కొద్ది పాటి వేషభాషలలో లేదా తెలివితేటలలో తేడా ఉన్నంత మాత్రాన మనిషిని పరమేశ్వరుడిగా ఊహించటం, భావించటం కూడా మహాపాపమే అవును. పైన వివరించినట్టి నశించిపోయే పదార్థముల ఉపాసన ఏదీ కూడా పరమేశ్వర ఉపాసన కానేరదు, ఆయనకు చేరదు. ఇట్టి కల్పితము, నశ్వరములైన వాటిని ఉపాసించువారెవ్వరు మోక్షమును పొందజాలరు.

అందుకే మహానుభావులైన ఋషీశ్వరులందరు నశ్వరమైన ప్రతి పదార్థమును తరచి తరచి పరిశీలించి “ఇది పరమేశ్వరుడు కాదు, ఇది పరమేశ్వరుడు కాదు అని తెలుసుకున్నారు. పరమేశ్వరుడు కేవలం ఒకే ఒక్కడని, ఆయన శాశ్వతుడని, నశ్వరమైన సృష్టిలోని పదార్థాలు ఏవీ కూడా ఆయనకు సాటి రావని గ్రహించారు”. అంతేకాక అలా తెలుసుకోవటము, గ్రహించటము, జ్ఞానమని, మోక్షసాధన యందు తోడ్పడునని వారు ప్రబోధించారు.

నేటికీ ఉన్న అజ్ఞానవాదులు తెలిపే కొన్ని సందేహములకు సమాధానములు అత్యంత ప్రాచీనములైన, పరమేశ్వర కృతములైన వేదములందు లభ్యమగుట ఆశ్చర్యకరము, అద్భుతము. పరమేశ్వరుడు అనంతుడు అని, అమిత శక్తిశాలి అని, మనిషి ఆయనను ఎప్పటికి తెలుసుకోలేదు కావున కంటికి కనిపించే, మనసుతో గ్రహించే వస్తువులతో ఆయనను ఉపాసించెదమని వాదిస్తు, విపరీతపు పోకడలు పోయేవారికి, వారి మూర్ఖపు వాదనలకు సమాధానముగా మహర్షి ఈ గ్రంథములో పై శ్లోకాలను పొందుపరిచి ఉండవచ్చు.

**-సశేషము** ✧

---

దక్కన్ బ్రహ్మసమాజమునందు ఆగష్టు15వ తేదీన నిర్వహించిన వ్యాసరచన పోటీలో మొదటి బహుమతి విజేత అయిన బి.ఎమ్.జి.హెచ్ పాఠశాలకు చెందిన విద్యార్థిని శ్రావ్య రాసినటువంటి వ్యాసములోని ముఖ్య అంశములను దిగువ ప్రచురించుచున్నాము.

## జాతీయ సమైక్యత

**ఉపోద్ఘాతం:-**

“అంతా ఒక్కటే మనము అంతా ఒక్కటే”

“పూరేకులు వేరైనా పూవు ఒక్కటే”

ఒక దేశంలోని ప్రజల ఆచార వ్యవహారాలు, సంస్కృతి సంప్రదాయాలు వేరైనా గాని జాతి ఒక్కటే. ఆ భావనను పాదుకొల్పేది సమైక్యత. ఈ సమైక్యత దేశం యెడల కలిగి ఉండడాన్ని “జాతీయ సమైక్యత” అంటారు.

**వివరణ:-** జాతి అనేది కులం, మతం, పుట్టుక, భాషను బట్టి నిర్ణయించడం జరుగదు. ఒక ప్రభుత్వ పరిపాలనలో స్పష్టమైన సరిహద్దుల నడుమ జీవించే ప్రజా సమూహాన్ని జాతిగా పరిగణించవచ్చు. ఈ సమూహంలో విభిన్న కులాలు, మతాలు, భాషలు కలిగిన వారు ఉండవచ్చు. ఈ విధంగా భిన్నత్వంలో ఏకత్వాన్ని సాధించటాన్ని జాతీయ సమైక్యత అంటారు. జాతీయ సమైక్యత, భిన్నత్వంలో ఏకత్వాన్ని సాధించుటవంటి సూత్రాలు ప్రపంచానికి నేర్పినది మాత్రం భారతదేశమే. సెల్విన్ లెన్ అను ఫ్రెంచి పండితుడు ప్రపంచంలోని అన్ని దేశాలలోను భారత జాతి వంటిది ఇంకొక జాతి ఎక్కడ

కనబడదు అని మెచ్చుకున్నాడు. ఆ విధంగా ఎందరితోనో మెప్పించుకున్న దేశం మన భారత దేశము. ఇటువంటి పేరు ప్రతిష్ఠలు కలిగిన దేశంలో జీవిస్తున్నందుకు ప్రతీ భారత పౌరుడు గర్వించాలి. మన దేశ సంస్కృతి సంప్రదాయాలు, చరితను బట్టి ఎన్నో చట్టాలు అమలు పరిచి, అధిక ప్రాధాన్యతను ఇవ్వడం జరిగింది. కాని దురదృష్టవశాత్తు కొందరు చేసే కుట్రల వలన, ఉగ్రవాదుల దాడుల వలన మన దేశంలో ఐక్యత అనేది తగ్గిపోవడం స్పష్టంగా కనబడుతుంది. "ఐకమత్యమే మహాబలం" అన్నారు. ఇది వాస్తవమే ఒంటరిగా ఉండడం వలన దేనిని సాధించలేము. ఐకమత్యంతో ఉంటే ఎంత పెద్ద ఆపద వచ్చినా తట్టుకోగలము. ఈ విషయాన్ని అందరికీ తెలిసేటట్లు చేయాలి. ముఖ్యంగా ఈ విషయాన్ని విద్యార్థుల చెవిలో వేయాలి. ఎందుకంటే "నేటి బాలలే రేపటి పౌరులు" కావున ప్రతి ఒక్క పాఠశాలకు వెళ్ళి జాతీయ సమైక్యత గురించి బోధించుట వలన వారిలో కొంత జ్ఞానం పెరగవచ్చు. మార్పు రావచ్చు. ప్రభుత్వం కూడా కొన్ని చర్యలు చేపట్టి, దేశంలోని వారికి ఐక్యతా భావాన్ని గురించి చెప్పాలి. అప్పుడే దేశంలోని ప్రజలంతా ఏ అడ్డంకులు లేకుండా ముందుకు సాగుతూ, ప్రపంచ స్థాయిలో దేశాన్ని నిలుపుతారు. ఉదాహరణకు ఉగ్రవాదదాడులు, నక్సలిజం వంటి వాటి వలన కూడా దేశం అసమైక్యతతో నిండి ఉంది. ఆ అసమైక్యతను తొలగించి వారిలో జాతీయ సమైక్యతను పెంపొందించటానికి అందరమూ పోరాడుదాము. తద్వారా దేశాన్ని అందరూ కలిసి అభివృద్ధిపరిచి ప్రపంచ స్థాయిలో నిలబెట్టవచ్చు ముఖ్యంగా ప్రభుత్వం ఇటువంటి ముఖ్య విషయాల్లో అనేక చర్యలు తీసుకొనుట వలన కొంతమేరకైన మన దేశంలో మార్పు రావచ్చు. కులము, మతము అని వేరు చేయకుండా అందరమూ కలసి దేశ అభివృద్ధిని కోరుకుంటూ ముందుకుసాగుదాం. ప్రతి ఒక్కరికి అనగా చిన్న నుండి పెద్ద వరకు ఎవ్వరికైనా భారతదేశం అనగానే ముందుగా ఐక్యత గుర్తుకు రావాలి. అప్పుడు మనందరి ఐక్యతను చూసి ఇతర దేశాలు మన దేశాన్ని ఆదర్శంగా తీసుకొనవచ్చు.

**ముగింపు:-** మనము కలిసి ఉంటేనే ఎంత పెద్ద ఆపద వచ్చినా దానిని అడ్డుకుంటాము. మన దేశ నాయకులు కూడా కలిసి ఉండుట వలనే మన దేశానికి స్వాతంత్ర్యంను సాధించారు. స్నేహభావన ఉంటే ఏ పనైనా సులభంగా సాగుతుంది. ✦

---

వీరేశలింగం అనగానే వితంతు పునర్వివాహాలు ప్రధానంగా గుర్తొస్తాయి. కాని సమాజంలో పేరుకుపోయిన ప్రతి చెడును ఆయన చీల్చిచెండాడారు. ఆచారాలు, శాస్త్రాల పేరిట సాగిన బూటకాలను పటాపంచలు చేశారు. పెద్దమనుషుల అల్పబుద్ధులను బదాబదలు చేశారు. ఆనాటికి అది గొప్ప సాహసమే. ఈ నాటికి కూడా వాస్తు పేరిట, శకునాల పేరిట సాగే తతంగాలను చూస్తూనే ఉన్న మనం వీరేశలింగం అన్నేళ్ళ కిందటే వాటిని వినోదాత్మకంగా, విశ్లేషణాత్మకంగా చెప్పిన తీరుకు విస్తుపోకుండా ఉండలేం. ఆయన రచించిన "హాస్య సంజీవని" అనే పుస్తకములో నుంచి 'అతి బాల్యవివాహము' అనే రచనను యథాతథముగా ఈ సంచిక యందు ప్రచురించుచున్నాము.

# అతి బాల్యవివాహము

**- శ్రీ కందుకూరి వీరేశలింగం**

**ప్రదేశము:- పంతయ్య పంతులుగారి ఇల్లు.**

**(పంతయ్యపంతులుగారును, సీతయ్య సిద్ధాంతిగారును కూరుచుండి మాటాడుకొనుచుండగా భుజంగరావుగారు ప్రవేశించుచున్నారు.)**

పంత-- భుజంగరావుగారు! దయచెయ్యండి. (అని కొంచెము లేచి తివాసీ చూపుచున్నాడు.)

భుజం-- మీరు దయచెయ్యండి. నేను కూర్చుంటాను. స్నేహితులమూ దగ్గర బంధువులమూ కూడా అయిన మనలో మనకు వచ్చినప్పుడల్లా ఇటువంటి మర్యాద లేమిటండీ? (అని కూర్చున్నాడు.)

పంత-- ఈ సిద్ధాంతిగారు బహు ఘట్టివారు సుమండీ. మీ కుమార్తె వివాహానికి ఈయన చేతనే ముహూర్తం పెట్టించవలెను.

భుజం-- నా కుమార్తె వివాహానికి అప్పుడే తొందర యేమి? ఇక నాలుగేళ్ల మీదటి మాట. అప్పుడు చూచుకుందాము.

పంత-- మీరు అలా సెలవిస్తారేమి? మీ అమ్మాయి మా పెద్ద కుర్రదానికంటే నాలుగేళ్లు పెద్దది. మా అమ్మాయికి రేపు మాఘ బహుళంలో పెళ్లి తలపెట్టినాము.

భుజం-- నాలుగేళ్లు వెళ్లలేదు. మీ చిన్నదానికిప్పుడే వివాహమేమిటండీ?

పంత-- అవును. పెళ్లి పనులు చెయ్యడానికి వ్యవధానము లేదు గనుక మొదట ఈ మాఘమాసములో వివాహం చెయ్యతలచుకోనే లేదండి. సిద్ధాంతిగారు పై సంవత్సరము చైత్ర వైశాఖ మాసములలో ముహూర్తాలు లేవంటూ ఉన్నారు. ఏమండి సిద్ధాంతిగారూ! రేపు చైత్రమాసంలోగాని వైశాఖ మాసంలోగాని పెళ్లి ముహూర్తాలున్న వండీ?

సీత-- లేవండి. ఈ మాఘంబహుళ పంచమీ బుధవారమునాడుంచినదే దివ్యముహూర్తమండి.

భుజం-- ఏమయ్యా మా ఇంటి ఎదుట ఉన్న కోమటి కన్నయ్యగారి కొరకు చైత్రశుద్ధమందు మీరే వివాహముహూర్తం పెట్టినారటే; చైత్రవైశాఘాలలో ముహూర్తాలు లేవంటారేమి?

సీత-- (కొంచెమాలోచించి) ముహూర్తాలకేమండీ? ఎవో ఒక మోస్తరు ముహూర్తాలు ఎప్పుడూ ఉంటవండి. చైత్రవైశాఖాలలో ఉన్న ముహూర్తాలు తమవంటి గొప్పవారి ఇళ్లల్లో పెట్టదగ్గవి కావు. అవెల్లాకోమటి వాళ్లకూ గొల్లవాళ్లకూ తగి ఉంటవి. రేపటి మాఘమాసములో పెట్టినది మహామంచి ముహూర్తమండి. అలాంటి ముహూర్తము మరినాలుగేళ్ల దాకా రాదండి. కన్నయ్యసెట్టి పెళ్లానికి మాఘమాసంలో వ్రనవదినములు వస్తవంటే కక్కూర్తిపక్షంలో చైత్రమాసముహూర్తం పెట్టినాను.

పంత-- మనకంటువంటి కక్కూర్తి పక్షం ఎందుకు? మాఘమాసంలోనే చేతాము. డబ్బుగలవాడికి రేపు పెళ్లి తలపెట్టుకుంటే ఈ బస్తీలో సమస్త వస్తువులూ అదునుకు దొరుకుతవి. ఒక్క అప్పడాలూ వడియాలు మాత్రం పెట్టించుకోవలెను.

భుజం-- చైత్ర వైశాఖమాసాలలో ముహూర్తాలు ఉన్నా మీ చిన్నదాని వివాహం అప్పుడు చెయ్యడం సమేతు నాకు ఇష్టం లేదు. అధమ పక్షం పిల్లదానికి పది పన్నెండేళ్లు వచ్చేవరకైనా అట్టే ఉండవలెనని నా తాత్పర్యం.

పంత-- మీ ఇంగ్లీషు చదువుకున్న వారికందరికీ యేమీకాని ఇటువంటి బుద్ధులేనండి. స్కూలులో చదువుకునే పదేళ్ల పిల్లకాయ సమేతూ ఇటువంటి మాటలే చెపుతాడు. మీరు ముద్దూ ముచ్చట బాగా ఎరగరు. చిన్నపిల్లలకు పెళ్లి చేస్తే ఉండేసోగసు పెద్ద పిల్లలకు చేస్తే ఉండదు. కొంచెము జ్ఞానం వచ్చిన తరువాత పెళ్లి కూతురు పల్లకీలో సిగ్గుచేత తలకాయ వంచుకుని కూర్చుంటే ఏమి సొగసుగా ఉంటుందండీ? అజ్ఞానదశలో వివాహం చేస్తే ఏమీ తెలియక ఖులాసాగా పెళ్లి కొడకూ పెళ్లి కూతురూ నవ్వుతూ పేలుతూ సిగ్గుఎరుగక ఆడుకుంటూ ఉన్నట్టుంటే చూడడానికి బహుముచ్చటగా ఉండుంది. చక్కగా చిన్నపిల్లనూ పిల్లవాడినీ పెళ్లి పల్లకీలో పెట్టి ఊరేగిస్తే బొమ్మల పెళ్లిలాగు బహు అందంగా ఉంటుంది.

భుజం-- బొమ్మల పెళ్లివలె వివాహం వట్టివేడుక కార్యం గాదు. దంపతులు.

పంత-- ఆహాహా! పెళ్లి వేడుక కార్యం కాదంటూ ఉన్నారే. ఇంకా యేముంది? మనము చేసే శుభకార్యములలో ఇంతకంటే వేడుక కార్యం యేమి ఉంటుందండీ?

భుజం-- ముందుగానే నవ్వక నా మాట కడతేరా విని మరీ నవ్వండి. వేడుక కార్యం కాదంటే కేవలం తమాషా కోసం చేసేదికాదని నా అభిప్రాయం. పెళ్లి ఉద్దేశం వధూవరులు యావజ్జీవం సుఖపడడానికిగాని బాజాభజంత్రీలు చూచి మనం సంతోషించడానికి కాదు. కాబట్టి కార్య గౌరవమును బట్టి సంగతి బాగా ఆలోచించవలెను. నేనేమో అమంగళ వాక్యాలు పలుకుతూ ఉన్నానని కోవపడవద్దు. నేను మీ మాటకాదు; లోకసామాన్యం మాట చెపుతాను. కీడెంచి మేలెంచమని సామెత ఉన్నది. గనుక, ముందుగా మనము చెడ్డనే చూచుకోవలెను. సాధారణంగా లోకంలో పిల్లలకు పది పన్నెండేళ్లలోగానే మారకం విస్తారంగా ఉంటుంది. మనం ఎంత చిన్నతనంలో వివాహం చేసినా వధూవరులకు యుక్తవయస్సు వచ్చేవరకూ ఎలాగూ వాళ్లు సుఖం అనుభవించడానికి వల్లలేదు. కాబట్టి పిల్లదాని వివాహం అయిదేళ్లప్పుడు చేసినా పన్నెండేళ్లప్పుడు చేసినా ఫలానికి ఒకటే అవుతుంది. మరీ చిన్నతనంలో వివాహం చెయ్యడం చేత మాత్రం బహు నష్టాలు ఉన్నవి. అందులో పెళ్లి కొడుకుకేమైనా ఇబ్బంది తటస్థించిన యెడల చిన్నది యావజ్జీవమూ దు:ఖపడవలసి వచ్చును. పిల్లదానికేమైనా తటస్థించిన యెడల భర్తకు సుఖం కలుగకపోవడమే కాకుండా మొట్టమొదట పెళ్లికైన సొమ్మంతా వ్యర్థమై పోతుంది. మనము నాలుగేళ్లు చూచి మరీ వివాహం చేస్తే, మొట్టమొదట ఇస్తామనుకొన్న వరుడు కాలం చేసినా చిన్నదానికేమీ ఇబ్బంది లేదు. వృధా ఖర్చున్నూ కాదు. ఇస్తామన్న పిల్ల కాలం చేస్తే పెళ్లి కుమారుడి వారికీ అలాగే వృర్థ వ్యయమున్ను, లేనిపోని దు:ఖమున్ను కూడా తప్పిపోతవి. మీకు దగ్గర బంధువుణ్ణీ, స్నేహితుణ్ణీ కూడా

గనుక, మీ క్షేమమునూ పిల్లదాని క్షేమమునూ కూడా కోరి హితం చెపుతూ ఉన్నాను. నా మాటవిని పిల్లదానికి పది సంవత్సరములు వచ్చిన మీద మీరీ వివాహం తలపెట్టండి.

పంత-- అవును మీరు సెలవిచ్చిన మాటలు బాగానే కనపడుతూ ఉన్నవి. కాని మాఘమాసంలో మా పిల్లవాడికుపనయనం తలపెట్టినాము. వాడికి యేడేళ్లు వచ్చినవి. వడుగు ఈడు దాటిపోయినది. గనుక వేగిరం ఉపనయనం చెయ్యక తప్పదు. కార్యంలో కార్యం చేసివేస్తే ఖర్చు తక్కువవుతుందని నా అభిప్రాయం.

భుజం-- యేవుపనయనంలో చేసినా డబ్బుఖర్చు తప్పదు. మహా కూడివస్తే యాభై రూపాయలు కూడివస్తవి; నూరు రూపాయలు కూడివస్తవి. వేడుకకు విలువ లేదు. ఇంత డబ్బు ఖర్చు చేస్తేనేకాని పెళ్లి కాదని నియమం లేదు. పది రూపాయలతో చేసినా పెళ్లే అవుతుంది. పదివేల రూపాయలతో చేసినా పెళ్లే అవుతుంది. పిల్లదానికి పదేళ్లు వచ్చినప్పుడు మీరంత చేతిలో డబ్బు లేకపోతే స్వల్పంతోనే చెయ్యవచ్చును.

పంత-- అదీ కాదండి. మా తండ్రిగారు పెద్దలయినారు. మనుమరాలి పెండ్లి కార్యం చూడవలెనని వారు బహు ముచ్చటపడుతూ ఉన్నారు. వారు--

భుజం-- ఆ సంగతి కూడా ఆలోచింతాము. మీ తండ్రిగారు పెద్దలయినారు. వారు చూడవలెననే కదా మీరు మీ పిల్లదాని పెళ్లికి తొందరపడుతూ ఉన్నారు? కాటికి కాళ్లు చాచుకుని మతిమాలి ఉన్న వగ్గు తండ్రి యొక్క వేడుక ఎక్కువా? మీ గర్భవాసాన్న పుట్టి ఈ లోకంలో యావజ్జీవమూ సుఖపడవలసిన మూడేళ్ల పసికూన యొక్క సౌఖ్యం ఎక్కువా? పిల్లదాని సుఖము విచారించకుండా తన వేడుక కోసం మనుమరాలిని పెళ్లి చెయ్యమనే ఈ ముసలాయన తాను స్వర్గంలో కూర్చుండి తరువాత దైవికంగా పిల్లదానికి వైధవ్యం తటస్థించి పెద్దవాళ్ల జీవానికి వుసూరుమంటూ యావజ్జీవమూ దు:ఖపడుతూ ఉంటే తానేమైనా వచ్చి అడ్డపడుతాడా?; ఆయనకు బొమ్మల పెళ్లిళ్లంత వేడుకైతే నిజమైన బొమ్మలనే రెండింటిని పల్లకీలో పెట్టి బాజాభజంత్రీలతో ఊరేగించి ఆయన వేడుక తీర్చుకోవచ్చు కదా!

పంత-- పోనియ్యండి ఈ సంగతి మరొకప్పుడు సావకాశంగా మాట్లాడుదాము. లోపల ఎందుకో పిలుస్తూ ఉన్నారు. వెళ్లవలెను.

(అని లేవగా అందరునూ లేచి వెళ్లుచున్నారు.) ✦

# God... Give Me Courage To Change...

**- Dr. Sushama joag and Dr.Dilip joag**

The cardinal principles of Brahmo/ Prarthana samaj were first written more than hundred years ago. Brahmoism has been, thus a dynamic movement. However, during the last few decades there seems to be no proper attempt to understand these principles. In the present article an attempt is made to look at the Brahmo principles from the modern scientific point of view and implement the Aims and objectives of a typical Brahmo/Prarthana Samaj as an institution.

In the present time registration of the Brahmo and Prarthana Samajes under the public Trust Act has become mandatory. As per the rules and regulations of the Public Charitable Trust Act, the institutions are required to provide Aims and Objectives of the Trust. It is not merely sufficient to enlist the Brahmo principles of faith in the Trust document to be submitted. It is our endeavour here, to elaborate on our views regarding the Aims and Objectives of the Brahmo and Prarthana Samajes, which are in concurrence with the Brahmo principles.

First and foremost, prayer and spiritual worship cannot be the considered as Aims and Objectives of Prarthana/ Brahmo Samajes! These are of course the foundations of Prarthana/Brahmo Samajes

and are the means of attaining spiritual enlightenment and upliftment of the soul.

This enlightenment and upliftment has to culminate in the realization of the all-pervading God, leading to inspiration for service to humanity and to the nature, which is all the creation of God. Ultimately such a service is the best means to become closer to God

**God is the author, creator, and preserver of the universe:**

When we look around the material world we realize the co-existence of the objects as small as atoms, invisible to the naked eye, and as large as stars, galaxies and black holes. Human beings are part of this universe and are at the top on this beautiful plant called earth, human civilization has seen various periods such as a stone age, bronze age, right upto the present age of silicon technology that is the electronic age. The human civilization has always strived for an improvement in the quality of human life. The change from one age to the other has taken thousands of years. However, with the advent of the modern technologies the time period of an age has been reduced to just a few decades. In the process of using modern technologies, man forgot that his existence depends on the coexistence of nature including the flora and fauna. Particularly in the last hundred years or so, human neglect of nature and the environment has given rise to problems such as green house effect, deforestation, pollution, uncontrolled growth of human population, exploitation of natural resource and so on. The list is too long to fully cite here. These problems are of the scale that is probably beyond the controlling ability of man. Today we read of international treaty on reduction of carbon emission, attempts for nature conservation, saving birds and animals from becoming extinct, and so on. The overall situation is so grim that human beings themselves do not know whether the earth will survive all these assaults.

Brahmo Samaj believes that God has created this nature. Human beings should do minimum interference with it. We say minimum interference, because some interference is inevitable for the growth and development of civilization. Today we talk of the sustainable development. Therefore, a time has come to focus on the actual objectives of Brahmo/Prarthana Samajes by taking into account the following:

God created the universe. He is the author and the preserver of the universe. Hence, service towards nature conservation, service to preserve flora and fauna on this planet is the fundamental duty of human.

**Brotherhood of man and fatherhood of God:**

Brahmo/Prarthana Samajes believe in the brotherhood of man and fatherhood of God. This belief must be reflected in the actions and deeds of the fellow Samajists at the individual level and also at the institutional level. Prarthana/ Brahmo Samajes cannot survive in time to come, unless the upasana and prayers

are supplemented by the work leading to the development of the society at large. The aim should be to achieve spiritual development along with cultural and/ material development. Ultimately we must aim towards the creation of knowledge based and value based society. Several Brahmo and Prarthana Samajes have been carrying out social activities such as providing education to the masses and running orphanages. There are glittering examples around us such as some of the Brahmo Samajes. These have grown as these are spiritually and culturally/ materialistically beneficial to people. After all spirituality comes only after the basic needs-food, clothing and shelter - are fulfilled. Of course we cannot forget that the word 'Samaj' in the name of Brahmo/Prarthana Samajes has been coined by the visionary founders to imply that these institutions are for the benefit of the public at large.

The attribute that distinguishes man from other animals is his capacity to think. Brahmo/Prarthana Samajes have a solid foundation which is the reasoning power of man. In today's language, 'reason' is nothing but scientific attitude! Acharya Sitaram Brahmam in his discourses on Brahmoism had explicitly mentioned that 'scientific approach to look at ones religion is the gift of Brahmo Samaj to the society'.

To summarize, the Aims and Objectives of Brahmo/Prarthana Samajes can be modeled implemented as follows:

1. To carry out activities for the spiritual upliftment by worshiping the spiritual, all pervading, benevolent, omnipotent God. To conduct upasana and utsavs in his praise.

2. To spread the message of Brahmo/ Prarthana Samaj for the cause of interreligious harmony for the benefit of society, to work for communal harmony.

3. To carry out programmers of nature conservation, tree plantation, and such other activities leading to sustainable growth and development.

4. To run institutions such as schools, colleges, orphanages, old homes, hospitals, dispensaries, etc. To carryout student welfare activities.

5. To run need based courses, cultural champs for children and youth, to conduct training programmers and create facilities for physical fitness.

6. To publish and distribute and disburse books, C.D.s and any such material in physical and electronic form for the benefit of the society.

7. To imbibe the scientific attitude among the children any youth by conducting suitable programmers.

8. In a nutshell, strive to create knowledge based and value based society.

Dynamism is the characteristic of Brahmoism, unlike other religions. Therefore, a fresh look at the Brahmo principles and Aims and Objectives of Brahmo/Prarthana Samajs as Institutions is necessary. However, we require courage to change. ✧

## Simple Living

**- Rajesh**

We all agree that most of the things we want are not really for ourselves. We want them to impress our neighbours, friends and relatives. This kind of life can never be fulfilling or pleasurable. This is because we are not born to please or impress others and we can never even do so. Whatever we do people only look for opportunities to find flaws in us and this leaves us even more dissatisfied. We try to earn more and more, reach at a high position in the company, increase our social circle and shop for expensive clothes and household items – what for? All this is done to establish a good social standing.

Now, this is not to say that there is something wrong with being ambitious and making a good living. All this might as well bring us satisfaction at some level, but it also takes away a lot from us. However, in the quest of making it big professionally and earning more and more to quench the undying desires people spend a lot of time at work and neglect their parents, spouse and kids. This distances them from the family and disturbs their personal relationships and all this only leads to stress.

If we lower our materialistic wants and stick to our needs, we shall be able to create a balance between our personal and professional life. This way we shall be able to spend more time with our family where the true joy lies. We shall also have enough time for ourselves, to look within and find out our true purpose of life. This bring us to the question of what is the purpose of life? It is definitely not to make more money or live luxuriously. Its about knowing our true self, relation with God and always try to please him in whatever we do. Our purpose is fulfilled once we start living in a simple way and concentrate on what makes God pleased with us.

---

## M.V.BHAGYA REDDY VARMA

**- Rajani**

**Bhagya Reddy Varma** was a great social reformer, an Indian political leader, educational activist and chief advisor He was the "**Father of The Dalit Movement**" in Andhra Pradesh. He fought against untouchability, abolition of *Jogini* and *Devadasi* systems. He was born in the princely Hyderabad State to Madari Venkaiah and Madari Ragmamba on 22 May 1888. He was educated in Secunderabad with the help of Francis Xavier Dos Santos, a Roman Catholic barrister. He began his career as a Dalit social activist and inspired by Jyotirao Phule, he raised the voice against caste discrimination. He was also associated with Brahmo Samaj.

In 1906, Sri Bhragya reddy varma started Jagan Mitra Mandali to educate dalits by means of bhajans, telling stories by 'Hari Katha' a traditional folk theater art. At the end of each program, he used to add a punch line to motivate the Dalits in attendance. Slogans like "Dalits are not untouchables", "they are backbone of this country", "we are Adi Hindu", came to be

popularized by him. He established Manya Sangam in the year 1911 a social organization, to bring awareness in Dalits and later named it as Adi Hindu ("Original Hindu"). The Bhajan Mandali under the supervision of Manya Sangam provided reading rooms and subscribed various magazines like Andhra Patrika, Deenabandhu, etc. The Mandali focused on two social evils i.e. prohibition of drinking in social functions and Devadasi system. The Mandali also celebrated and conducted the marriages of poor families with the organizations funds. They encouraged inter-caste marriages. Bhagya reddy varma advocate inter- caste marriage between Dalits and upper caste Hindus through his writings in the form of pamphlets and essays in his newspaper. One of the prominent works of this advocacy was his Veera Surata Manjari: Mala pillanu Rakumarudu pendliyaduta (the marriage of Royal Prince and Dalit Girl) a short novel.

Bhagya Reddy Varma supported separate electorates for the Dalits. "He was older to Ambedkar and was involved in emancipation of the downtrodden and women right from 1906, when he was a teenager. He recommended the name of Ambedkar to attend the Round Table Conference in the Lucknow meaning".

Those were dark times when Dalit children were grossly neglected in schools. Bhagya Reddy Varma and his associates focused their energies on spreading education. Education for them was an important tool in the social and moral upliftment of their brethren. In 1910, Bhagya Reddy Varma with active support of Manya sangam, started three primary schools in three Dalit localities Eesmaiah bazaar, Lingampally and Boggulakunta. Inspired by the success of these schools, more schools were opened in different parts of Hyderabad and Secunderabad. Although the medium of instruction was Urdu, the Adi Hindu League started 26 schools (2500 students) with Telegu as a medium of instruction in Hyderabad and Secunderabad region. These schools were funded by the Jeeva Raksha Pracharak Mandali, or Deccan Humanitarian League and also by donations from the public. The Bhagya Memorial Girls High School at Eesmaiah Bazar, Koti, Hyderabad, Telangana, which was started in 1913 is still functioning.

Between 29 and 31 March 1922, the Adi Hindu League organized the first all India Adi Hindu conference at Hyderabad. The objectives of this organization were to eradicate social evil of intemperance, system of animal sacrifice, the custom of dedicating girls to deities, to prevent child marriages and create friendly relations between all the untouchable castes and the people of the high castes. For propagation of these objectives, the organization started an English monthly magazine known as The Panchama,which tried to create awareness among untouchables through literature and lectures. He was the first president of the Andhra Desa Panchama conference at Vijayawada in 1917. In the same year a conference at Vijayawada 'Pratam Andhra - Adi Hindu' meeting was held. Bhagya Reddy Vermas's speech was very much attracted

by Mohandas Karamchand Gandhi's attention at 'Akhila Bharata Hindu' round table conference in Calcutta. In 1919, a meeting held with Jangamulu, Dasulu, Mulnavasi, for the Adi Hindu beneficial program. The purpose of this event was to resolve the internal issues in Dalit community; he insisted the Panchayat court system to settle disputes among Dalits. In 1925 Adi Hindu Hand skills exhibition was held to showcase the Dalits skills to the world. Bhagya reddy Varma launched a moment against Devadasi Partha, forcing the Nizam to declare it as a crime. He also campaigned on many social issues like Child Marriages, Black Magic, encourage Women Education, Alcohol prohibition etc. He wrote songs against the consumption of alcohol (Madhyapana Nishedha Keertanalu- songs on prevention of alcohol consumption) which were dramatized and performed in Dalit localities by Adi Hindu League activists. In 1925, Bhagya Reddy Varma started a Telugu fortnightly magazine called Bhagyanagar Patrika, through which he addressed Dalits to abstain from intoxicants and give up child marriages and the practice of animal sacrifice. His work was spread to neighboring states Karnataka, Tamil Nadu and Maharashtra, and people from these states also joined the voices to follow the revolution. In 1930, in an historical speech he announced to take the Dalit issues to the British notice in the upcoming Ninth All India Round Table Conference at Lucknow on 27, 28 December 1930. The agenda was to recognize the Dalits as Adi Hindu rather than Panchmilarnulu (untouchables).

In 1931, Nizam Government has come forward to agree the demands of Reddy and registered the Dalits as Adi Hindus in the general elections. He carried out relief operations to the sufferers of plague disease in Hyderabad through his Swastic dal volunteers and saved many lives. the Nizam of Hyderabad appreciated this and gave certificate. Later, the Nizam appointed him as chief adviser to his government. His foresight and vision enabled him to acquire land and build the magnificentAdi Hindu Bhavan in 1925 at Chadarghat, Hyderabad, which was the platform for the many revolutionary meetings. A meeting of Adi Hindu social service league was convened at Adi Hindu Bhavan, Hyderabad in 19th December 1937. The league considered the political demands of the Adi Hindus and decided to submit a memorandum for reservation of seats in legislature in proportion to their population. He travelled all over India between 1906 -1938 to fight for the rights of untouchables and met eminent persons. He was great orator and delivered 3348 speeches between 1906-1931. He was associated with prominent judges, jagirdars like justice R.S Naik, Rai C Bal Mukund, Gopal Rao EKbote and Raja Dhanraj Girji Vaman Naik, and worked for the upliftment of depressed classes.

Despite of significant contributions by Bhagya Reddy Varma, He could not transform socio economic conditions of the Dalits due to numerous contradictions of Adi Hindu leaders' ideas. Most notably, the very purpose of claiming an Adi Hindu identity was to move away from the Brahmanical social structure, claim a respectable social identity, and on its basis

construct a strong and united Adi Hindu community. He expired at the age of 51 years on 18-02-1939 which was a great loss to the people at large. Later his son Padmashri M.B. Gautam took up the unfurnished work of his father till his death in July 2010. KNow new management committee and trust board members carrying out the activities.

## సందేశములు

ధర్మసాధని జూలై – 2018 లో మీరు ప్రచురించిన బ్రాహ్మధర్మములో మహర్షి దేవేంద్రనాథ్ ఠాగూర్ వివరణ ఇస్తూ ముగింపులో "పాపములు చేయువారి పట్ల పరమేశ్వరుడు అతి భయంకరుడని, ఎవరైతే పరమేశ్వరుడి గొప్ప తనమును, ఆయనే సమస్త విశ్వమునకు ఆధారమన్న సత్యము తెలుసుకొని అనునిత్యము ఆయన శిక్షకు భయపడుతూ, ఆయన నియమములకు అనుగుణంగా జీవించుటలో ఆనందము పొందుదురో వారు అమృతులగుచున్నారని అదియే మానవ జీవన లక్ష్యమని చక్కగా వివరించారు.

వ్రాసిన మహర్షికి, ప్రచురించిన మీకు, మరియు సంపాదక వర్గానికి నా హృదయపూర్వక ధన్యవాదములు.

సిలువేరు సుదర్శన్
భాగ్యనగరము.

# MESSAGES

Sri Ravi Sankar Banda Garu,
Editor, Dharma Sadhani,
Pranams.

In Dharma Sadhani July 2018 K. Rajani Garu in article Sri Raghupathi Venkataratnam Naidu - Part II while summing up rightly said "Today's Society is once again in the need of "Social Purity Association" that future generations become pure as well.

I thank editor as well as writer alot for publishing and contributing articles for inspiration to Brahmos.

Siluveru Sudarshan
Bhagya nagar

## సమాజ వార్తలు

ఆగష్టు 15, 2018 భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకలను బ్రహ్మసమాజ మందిరములో నిర్వహించారు. రిటైర్డ్ మేనేజర్ (స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా) శ్రీబాలనరసింహ గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శ్రీయుతులు, సిలివేరు సుదర్శన్, అజయ్ గౌతమ్ పాల్గొని వేడుకలను చక్కగా నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆగష్టు 12వ తారీఖున బ్రహ్మ సమాజ మందిరంలో పిల్లలకు "జాతీయ సమైఖ్యత" అనే అంశం పై తెలుగులో మరియు ఇంగ్లీషులో వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో విజేతలైన బాలికలకు ఆగష్టు 15వ తారీకున బహుమతులను ప్రదానం చేసారు.

## విరాళములు

| తేది | దాతపేరు | సొమ్ము | సందర్భము |
|---|---|---|---|
| 08.08.2018 | శ్రీ సిలువేరు సుదర్శన్ | 812/- | 1. ద్వితీయ కోడలు జ్యోతిర్మయి 41వ జన్మదినం (5 సెప్టెంబర్) రూ 116/-<br>2. ప్రథమ పుత్రుడు మధుసూధన్ ప్రథమ పుత్రిక అంజలి ఓమ్ 16వ జన్మదినం (25 సెప్టెంబర్) రూ 116/-<br>3. మధుసూధన్ ద్వితీయ పుత్రిక ఆరతి మెహార్ 12వ జన్మదినం (26 సెప్టెంబర్) రూ 116/-<br>4. తండ్రి కిష్టయ్య గారి 35వ వర్ధంతి (4 అక్టోబర్) రూ 116/-<br>5. ద్వితీయ పుత్రుడు ఓం ప్రకాశ్ ప్రథమ పుత్రుడు అనితేజ్ 15వ జన్మదినం (10 అక్టోబర్) రూ 116/-<br>6. ప్రథమ కోడలు శిరీష 43వ జన్మదినం (13 అక్టోబర్) రూ 116/-<br>7. పుత్రిక భారతి ద్వితీయ పుత్రుడు 23వ జన్మదినం (23 అక్టోబర్) రూ 116/- |

**వీరికి హృదయ పూర్వక కృతజ్ఞతలు.**

### ధర్మసాధని పత్రికలో నూతనముగా సభ్యత్వము తీసుకున్న పాఠకుల వివరములు

| పాఠకుని పేరు: | పాఠకుని ఊరు: |
|---|---|
| 1. మధు సుధన్ సిలువేరు | (U.S.A) |
| 2. ఓం ప్రకాశ్ సిలువేరు | (U.S.A) |
| 3. ఆచార్య కురాళ్ళ | భువనగిరి |
| 4. జి.వి.క్రిష్ణా రెడ్డి | యాదాద్రి |
| 5. బాలనరసింహ | హైదరాబాద్ |
| 6. వీరగోని సరస్వతి | వేములవాడ |

# బ్రహ్మ సమాజ క్యాలెండర్
## (ప్రాముఖ్యము గల దినములకు అనుగుణముగా)

**- చల్లా కేశవచంద్**

బ్రహ్మసమాజ ముఖ్య పండుగలు, ప్రముఖుల జయంతి, వర్ధంతుల సమాహారం కూర్చడానికి ప్రయత్నించాము. ఇది ప్రారంభం. ఇంకా ఎంతోమంది ప్రముఖుల పేర్లు ఇందులో వచ్చి ఉండకపోవచ్చును. కనుక మీ స్ఫురణకు వచ్చిన ఇతర ప్రముఖుల వివరములు పంపితే ఈ క్యాలెండర్‌ను ఇంకా విస్తృతము చేయగలుగుతాము. మీ అందరి సహకారము ఆశిస్తున్నాము. ఈ సంచికలో సెప్టెంబర్ మరియు అక్టోబర్ నెలల క్యాలండర్‌ను ప్రచురించాము.

**సంపాదకులు**

**ఏకం ఏవా అద్వితీయం బ్రహ్మం సన్నామ రూప వివర్జితం**

**ఓం అద్వితీయాయ నమః** | **ఓం కాలాంతకాయ నమః**

| మాసము: సెప్టెంబర్ | | మాసము: అక్టోబర్ | |
|---|---|---|---|
| తేది: | | తేది: | |
| 15 | గోగులపాటి వెంకట ప్రభాకర్ వర్ధంతి (2008) | 1 | బ్రహ్మర్షి రఘుపతి వెంకటరత్నం జయంతి (1862) |
| 27 | శ్రీరాజారామమోహన్ రాయ్ వర్ధంతి (1833) | 2 | మహాత్మగాంధీ జయంతి (1869) |
| 30 | శివనాధశాస్త్రి వర్ధంతి (1919) | 2 | పి.సి.మజుందార్ జయంతి |
| | | 9 | డా. మాణిక్ చందర్ వర్ధంతి (1997) |
| | | 9 | గోగులపాటి రామమోహన్ జయంతి (1932) |
| | | 9 | గోగులపాటి సూర్యకాంతం జయంతి (1925) |
| | | 31 | శ్రీమతి శేషారత్నం వర్ధంతి (2016) |